


నేటి దినపత్రిక

**19వ వసంతంలోకి ...**

# సూర్య

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

గురువారం 4 డిసెంబర్ 2025 పేజీలు 11


# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ఏ.పి.మహేష్ అర్బన్ కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ డైరెక్టర్ల ఎన్నికలు డిసెంబర్,7వ తేదిన నిర్వహించనున్న నేపథ్యంలో బుధవారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని శంకర్‌జీ మెమోరియల్ హాల్‌లో ఎన్నికల నిర్వహణపై పి.ఓ.,ఎ.పి.ఓ.లకు చేపట్టిన శిక్షణ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారితోకల్సి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మొత్తం 37,000 మందికిపైగా ఓటర్లు బ్యాలెట్ విధానంలో తమ ఓటును వినియోగించుకోనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్రలోని ముంబై,రాజస్థాన్‌లోని జైపూర్,బిల్వాడ,ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ,విశాఖపట్నం,రాజమండ్రి, గుంటూరు,తెలంగాణ రాష్ట్రం లోని హైదరాబాద్ నగరంతోపాటు ఖమ్మం, కరీంనగర్,వరంగల్ జిల్లాల్లో ఎన్నికల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. బోగస్ ఓట్లను నియంత్రించడంలో ప్రత్యేక దృష్టిని పెట్టాలని,

మిగతా 2లో

# శ్రీకాంతాచారికి నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అమరుడైన శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు నివాళులర్పించారు. బుధవారం ఎల్బీనగర్లోని శ్రీకాంతాచారి విగ్రహానికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలకు రోడ్లపై ఆహారం పెట్టొద్దు

- ప్రజలకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు తేవొద్దు
- కుక్కల ప్రేమికులకు మధురానగర్ సంక్షేమ సమితి వారి విజ్ఞప్తి
- ఇదే విషయమై కాలనీలో ప్రత్యేకంగా బ్యానర్లు ఏర్పాటు చేసిన అసోసియేషన్ వారు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నగరంలో వీధి కుక్కల సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇటీవల పలు ప్రాంతాల్లో వీధి కుక్కల దాడులకు గురై ప్రజలు గాయపడుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు ప్రయాణీకులను, వృద్ధులను, పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా నగరంలోని హయత్‌నగర్ ప్రాంతంలో మంగళవారం ఓ మూగ బాలుడిపై 20 వీధి కుక్కలు దాడి చేసి ఎక్కడపడితే అక్కడ కొరికి పారేసిన దారుణ ఘటన నగర వాసులను కలవరానికి గురిచేసింది. ఈ వార్త పత్రికల్లో బుధవారం ప్రముఖంగా ప్రచురితమైంది. సాధారణంగా గుంపులు గుంపులుగా తిరుగుతున్న వీధికుక్కల్లో కొన్ని విపరీత ధోరణితో రెచ్చిపోయి దారినపోయే వారిపై తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. ఇదిలా ఉండగా కొందరు వ్యక్తులు రోడ్లమీదే వీధి కుక్కలకు ఆహారం పెట్టడం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయి. ఇదే అంశంపై సుప్రీంకోర్టు బెంచ్ వారు తేది: 11-08-2025న ఇచ్చిన తీర్పులో విపరీత స్వభావం కలిగిన వీధి కుక్కలను ప్రత్యేక షెల్టర్లకు తరలించాలని, వాటిని తిరిగి రోడ్లపై వదలరాదని పేర్కొంది. దీనినే త్రిసభ్య ధర్మాసనం సమర్థిస్తూ తేది: 22-08-2025న ఇచ్చిన తీర్పులో వీధికుక్కలకు ప్రత్యేకంగా ఫీడింగ్ స్థలాలను కేటాయించాలని, అంతేగానీ ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై, పబ్లిక్ స్థలాల్లో ఆహారం పెట్టే అలవాటును తొలగించాలని ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం

మిగతా 2లో

## రూ. 5 లక్షల కోట్ల భూ కుంభకోణంపై

# బీఆర్ఎస్ పోరుబాట

## మౌలాలి పారిశ్రామిక వాడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామిక ప్రాంతాల్లోని కోట్లాది రూపాయల విలువైన భూములను తక్కువ ధరకు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నాలు చేస్తుందని తెలంగాణ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనచారి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి పారిశ్రామిక వాడలో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ హైదరాబాద్ నగర పరిధిలో సుమారు 5 లక్షల కోట్ల రూపాయల భూములను 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హెచ్ ఐఎల్ టీపీ)' పేరుతో ప్రైవేటీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత చర్యలు చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా ఈ భూ దోపిడీపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ హెచ్ ఐఎల్ టీపీను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నా రని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ "గత ప్రభుత్వం హయంలో రైతులు ఇచ్చిన భూములను అతి తక్కువ ధరకే పరిశ్రమల అభివృద్ధి కోసం కేటాయించడం జరిగింద న్నారు. ఆ భూములను ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరిట రియల్ ఎస్టేట్ వ్యాపా రానికి అనువుగా మార్చి,

మిగతా 2లో

# అమరుడు శ్రీకాంతాచారి స్ఫూర్తితో బిసి రిజర్వేషన్ల సాధన కోసం పోరాడుదాం

● స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులు పోటీ చేసి గెలుపు దిశగా ముందుకు సాగాలి ● అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ మలి దశ తొలి అమరుడు శ్రీ కాంతాచారి స్ఫూర్తితో బడుగులు 42 శాతం బిసి రిజర్వేన్ల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కౌలె జగన్నాదం అన్నారు. శ్రీ కాంతాచారి వర్ధంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న శ్రీ కాంతాచారి విగ్రహానికి పూల మాలలు వేసిన విశ్వకర్మ నాయకులు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ అమరుడు శ్రీ కాంతాచారి అమరత్వంతోనే తెలంగాణ ఉద్యమం ఉధృతమై తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలు, ముఖ్యంగా విశ్వ బ్రాహ్మణులు పోటీ చేసి విజయం దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర మహిళా గౌరవ అధక్షురాలు సావిత్రి పట్నాల, ముఖ్య సలహాదారులు కనపర్తి లక్ష్మణాచారి, ఉపాధ్యక్షులు దాసోజు లక్ష్మణ్‌చారి, బాలాపూర్ అధ్యక్షులు వి. సత్యనారాయణ, బడంగ్‌పేట అధ్యక్షులు ఎర్రవెల్లి రాఘవేందర్‌చారి, బండ్లగూడ ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ, జాయింట్ సెక్రటరీ సునకపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మల్‌రెడ్డి రాంరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃతెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని కృష్ణ గోపాల్ సేవా సమితి ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సేవా సమితి చేస్తున్న నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సేవా సమితి అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్, ఉపాధ్యక్షుడు నరోత్తమ్‌కుమార్, కార్యదర్శి సచిన్ అగర్వాల్, దినేష్, సునిల్ మాల్కార్లు వివరించారు. సమాజ హితం కోరుతు కృష్ణ గోపాల సేవా సమితి చేస్తున్న కృషి అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి తెలిపారు. అనంతరం మల్‌రెడ్డి రాంరెడ్డిని శాలువాతో సత్కరించిన సేవా సమితి ప్రతినిధులు ఆయనకు మెమొంటో అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.



# అనంతవేణినగర్‌లో జిమ్ పరికరాలను పరిశీలించిన అరవింద్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని అనంతవేణినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను బుధవారం బిఆర్ఎస్ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి పరిశీలించారు. డివిజన్‌లోని 9 కాలనీలలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు కోటి 55 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించారని అందులో భాగంగా అనంతవేణినగర్‌లో అట్టి జిమ్ పరికరాలను కాంట్రాక్టర్ బిగించారని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి తెలిపారు. కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలను పరిశీలించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అశోక్‌కుమార్, ఉపాధ్యక్షుడు రాజేష్‌గౌడ్, ట్రెజరర్ ప్రసాద్, జాయింట్ సెక్రటరీ సిహెచ్. సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకృష్ణ, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# రూ. 5 లక్షల కోట్ల భూ కుంభకోణంపై బీఆర్ఎస్ పోరుబాట

**మొదటి పేజి తరువాయి :** లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం చేకూర్చేం దుకం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. ఇందులో భాగంగా సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే చాలా తక్కువైన ఎస్ ఆర్ ఓ రేటు 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, రాష్ట్ర ప్రజలకు రూ. 5 లక్షల కోట్ల భారీ నష్టం కలిగించే కుట్ర జరుగుతోంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాక, పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, స్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్లు, గిరిజన%–%దళిత గురుకుల పాఠశాలలు, లైబ్రరీలు, యుపీహెచ్ సీ ఆసుపత్రుల కోసం భూమి లేదని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, వేల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నదని ఎమ్మెల్యే విమర్శించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, మాట్లాడుతూ "ప్రజలు పారిశ్రామిక వాడల ఏర్పాటుకు నమ్మకంతో ఇచ్చిన భూములను, ప్రభుత్వం అప్పట్లో చేసిన కేటాయింపులను, వాటి అసలు ఉద్దేశాలను ఇప్పుడు పూర్తిగా విస్మరించి, రియల్ ఎస్టేట్‌కు మళ్లించడం కాంగ్రెస్ ప్రభుత్వ దురుద్దేశ్యం వెల్లడి అవుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, మేకల సునీత రాముయాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురామ్ రెడ్డి, రావుల అంజయ్య, మేకల రాముయాదవ్, జేపీసీ వెంకన్న, మోనార్ భాగ్యానంద్ రావు, మహ్మద్ ఉస్మాన్, వంశీ ముదిరాజ్, మా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, గౌలీకర్ దినేష్, నవాబ్, హేమంత్ పటేల్, వాసగోని శ్రీనివాస్ గౌడ్, మండలి చిన్నయాదవ్,చిందం శ్రీనివాస్,తోట నరేందర్ రెడ్డి, అనిల్ కిషోర్ గౌడ్, జీకే హనుమంత్ రావు, డోలి రమేష్, తులసి సురేష్, స్థానిక యువకులు, మహిళలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**మొదటి పేజి తరువాయి :**ఇతర రాష్ట్రాలకు వెళ్ళి ఎన్నికల నిర్వహణ అధికారులు ముందుగా అక్కడి ఓటర్ లిస్ట్‌ను స్వీకరించాలన్నారు. మెడికల్ శిబిరాలతోపాటు వీల్ చైర్లనుకూడా ఏర్పాటు చేయడం జరిగిందని,రాండమైజేషన్ ప్రక్రియద్వారా పోలింగ్ కేంద్రాలను కేటాయింపు చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల సామాగ్రిని ఈనెల 5,6,తేదిల్లో అందజేయడం జరుగుతుందని,ఎన్నికలు నిర్వహించే రోజున నిర్వహణ అధికారులు ఉదయం 6.00 గంటలవరకు రిపోర్టు చేయాలని, తదుపరి 8.00 గంటలవరకు పోలింగ్ కేంద్రాల్లో తప్పక ఉండాలని ఆమె సూచించారు. ఎన్నిక నిర్వహణ అధికారులు పి.ఓ.డైరీలో వివరాలను ఏప్పటికప్పుడు నమోదు చేయాలని, సామాగ్రిని పరిశీలించుకోవాలని, ఎన్నికల నిర్వహణ అధికారులు సమయ పాలన పాటించాలని ఆమె తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సెల్‌ఫోన్లు,పెన్స్ ,వాటర్ బాటిల్స్ ,ఎలక్ట్రానిక్ ఐటమ్స్‌కు ఏలాంటి అనుమతిలేదని,అట్టి వాటికోసం ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని కమలా నెహ్రూ పాలిటెక్నిక్,సరోజినీదేవి మహా విద్యాలయంలో 68 పోలింగ్ కేంద్రాలు, మరో 10 పోలింగ్ కేంద్రాలను మహరాష్ట్ర,రాజస్తాన్, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలోని మూడు జిల్లాల్లో జరుగునున్నాయని,ఎన్నికలు ఉదయం 9.00 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలవరకు నిర్వహించాలని ఆమె సూచించారు. ఓటర్లను ప్రభావితం చేయడం, ప్రలోభాలు ఇవ్వడం, నకిలీ ఓటు వేయడం, అనుమతిలేని వస్తువులు తీసుకురావడం, రెండు సార్లు ఓటు వేయడానికి ప్రయత్నించడం,పోలింగ్ ప్రక్రియలో అంతరాయం కలిగించడంవంటి ఏదైనా అక్రమ చర్యలకు పాల్పడితే, నిబంధనల ప్రకారం అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తదుపరి ఎన్నికల విధి విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డి.సి.ఓ. ప్రసన్న,లా ఆఫీసర్ శ్రీధర్, సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్‌సిఐ కాలనీలో సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీలో 92 లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు బుధవారం కార్పొరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి శంఖుస్థాపన చేశారు. కాలనీలలో ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశల వారిగా పూర్తిగా పరిష్కరిస్తున్నానని ఈ సందర్బంగా కార్పొరేటర్ రాగుల తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కాలనీ వాసులతో పాటు మల్లికార్జుననగర్ కాలనీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, గంగిరెడి, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు హరనాద్‌రెడ్డి, ఎఇ విఘ్నేశ్వరి, వర్క్ ఇన్స్‌పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాంతాచారి ప్రాణత్యాగం తెలంగాణ సమాజం మరువలేనిది

రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల పాత్ర కీలకమైనది

బిఆర్ఎస్ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్



వనస్థలిపురం, మేజర్న్యూస్ఃతెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అమరుడు శ్రీ కాంతాచారి 16వ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్‌లో ఉన్న శ్రీ కాంతాచారి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు చింతల రవికుమార్ పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంతాచారి ప్రాణత్యాగం తోనే తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడి, ప్రత్యేక రాష్ట్రం సిద్దించిందన్నారు. రాష్ట్ర సాధనలో ఉద్యమ కారుల పాత్ర కీలకమైనదని, ఎన్నికల ముందుకు ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు.

# కుక్కలకు రోడ్లపై ఆహారం పెట్టొద్దు



**మొదటి పేజి తరువాయి :**వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి వారు ఈ కోర్టు ఆదేశాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించడానికి ముందుకు వచ్చింది. కాలనీలో ప్రత్యేకంగా బ్యానర్లు ఏర్పాటుచేసి, కుక్కల ప్రేమికులు వీధి కుక్కలకు రోడ్లమీద ఆహారం పెట్టడం వల్ల కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. కోర్టు ఆదేశాలను గౌరవించి, కుక్కలకు ప్రత్యేకంగా కేటాయించిన షెల్టర్లలోనే వాటికి ఆహారం ఇచ్చేందుకు అధికారుల సూచనలు పాటించాలని విన్నవించారు. కాగా, వీధి కుక్కలతో పెరుగుతున్న దాడులు, వాటి వల్ల కలిగే ఇబ్బందుల నేపథ్యంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు, మధురానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కోరుతున్నారు.



# అమ్మకాలలో సోనాలికా సంచలనం

## ఏప్రిల్ నవంబర్ 25లో 1.26 లక్షల ట్రాక్టర్ విక్రయాలతో రికార్డు సృష్టి




ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : భారతదేశ నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్‌గా గుర్తింపు పొందిన సోనాలికా ట్రాక్టర్స్ మరో సారి తన సత్తాను నిరూపించింది. ఏప్రిల్%-%నవంబర్ 2025 కాలంలో అత్యధికంగా 1,26,162 ట్రాక్టర్ల %ుణ% (యేర్ టు డేట్) అమ్మకాలను నమోదు చేసి కొత్త రికార్డును సృష్టించింది. ఈ ఘనతతో దేశీయంగానే కాదు, అంతర్జాతీయంగా కూడా సోనాలికా తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంది. భారతదేశ వ్యవసాయం సాంప్రదాయ పద్ధతుల నుంచి సాంకేతికత ఆధారిత ఆధునిక వ్యవసాయానికి వేగంగా మారుతున్న తరుణంలో, ఈ అమ్మకాల వృద్ధి కీలక మలుపుగా నిలిచింది. మెరుగైన సామర్థ్యం, అధిక ఉత్పాదకత అవసరాల దృష్ట్యా రైతులు ఎక్కువగా హెవీ డ్యూటీ ట్రాక్టర్ల వైపు మొగ్గు చూపుతుండటం ఈ ఫలితాలకు ప్రధాన కారణంగా నిలిచింది.తదుపరి తరం టెక్నాలజీ ప్లాట్‌ఫామ్‌లు, పనితీరు ఆధారిత ఆధునిక సాంకేతికత, శక్తివంతమైన ఇంజిన్లతో రూపొందించిన సోనాలికా హెవీ డ్యూటీ ట్రాక్టర్లు ప్రస్తుతం 150 దేశాల్లో వివిధ నేల పరిస్థితుల్లో విజయవంతంగా పనిచేస్తున్నాయి. ఆధునిక ట్రాక్టర్లు, పనిముట్లను వేగంగా స్వీకరించడం, అనుకూల విధాన వాతావరణం, రైతులకు భరోసానిచ్చే %మీగ్రా% వ్యవస్థ ఈ అమ్మకాల ఊపును మరింత ఉత్సాహపరిచాయి.ఈ రికార్డు విజయంపై ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ, వ్యవసాయం భవిష్యత్ ఉద్దేశ్యపూర్వక ఆవిష్కరణలలోనే ఉంది. స్మార్ట్ ఫార్మింగ్ సొల్యూషన్స్ అభివృద్ధి కోసం తదుపరి తరం %=ఁఙ%లో నిరంతర పెట్టుబడులు పెట్టడానికి మేము కట్టుబడి ఉన్నాం. ఏప్రిల్ నవంబర్ 25లో 1,26,162 యూనిట్ల అమ్మకాలతో సాధించిన ఈ రికార్డు భారతీయ వ్యవసాయంలో జరుగుతున్న గొప్ప పరివర్తనకు శక్తివంతమైన సంకేతం" అని తెలిపారు.అదనంగా, %+ూ% విధాన రాయితీలు, %మీగ్రా% పెంపుదల వంటి చర్యలు రైతుల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయని, ఆధునిక ట్రాక్టర్లు మరియు స్మార్ట్ పనిముట్లను స్వీకరించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. "వ్యవసాయ రంగంలో ప్రపంచ శక్తి కేంద్రంగా భారత్ ఎదగడంలో మా సాంకేతికత, పనితీరు, విశ్వసనీయతతో రైతులకు మద్దతు ఇవ్వడం పట్ల మేము గర్విస్తున్నాం" అని అన్నారు. ఆధునిక వ్యవసాయ పర్యావరణ వ్యవస్థకు అనుగుణంగా రూపొందించిన స్మార్ట్ ట్రాక్టర్లను రైతులకు అందుబాటులో ఉంచేందుకు, సోనాలికా సంస్థ అత్యాధునిక ఉత్పత్తుల అభివృద్ధిలోను, తదుపరి తరం పరిశోధన అభివృద్ధి రంగంలోను పెట్టుబడులను కొనసాగించనుంది. ఈ దిశలో సంస్థ రాబోయే కాలంలో మరిన్ని మైలురాళ్లను అధిగమిస్తుందనే విశ్వాసం వ్యక్తమవుతోంది.

## బ్యాంకులు విద్యార్థులకు జీరో అక్కౌంట్ ఒపెన్‌కు పూర్తిగా సహకరించాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలోని విద్య,గృహ రుణాలకు బ్యాంకు అధికారులు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, బ్యాంకులు విద్యార్థులకు జీరో అక్కౌంట్‌కు పూర్తిగా సహకరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డి.సి.సి.,డిఎల్ఆర్సీ సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి,ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక ప్రణాళిక ప్రకారం ఇచ్చినటువంటి టార్గెట్‌ను సంపూర్ణంగా అమలు చేయాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. కొన్ని బ్యాంకుల పర్ఫామెన్స్ చాలా తక్కువగా ఉందని,మూడో త్రైమాసిక సమావేశంవరకు మెరుగుపరుచుకోవాలని ఆమె సూచించారు. సైబర్ నేరాలకు మోసపోకుండా ప్రజలు,వృద్ధులకు ప్రత్యేకంగా సదస్సులద్వారా తగిన అవగాహన కల్పించాలన్నారు. జిల్లాకు చెందిన బ్యాంకు అక్కౌంట్‌లేని విద్యార్థులకు అన్ని బ్యాంకులు పూర్తిగా సహకరించాలని బ్యాంక్ అధికారులను ఆమె ఆదేశించారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2025-26 ప్రకారం వివిధ రంగాల్లో రూ.420682.07 కోట్లు రుణాల లక్ష్యంగా ఉండగా, రెండో త్రైమాసికంలో(సెప్టెంబరు,2025) రూ.253493.19కోట్లు (60.26శాతం) రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎం.ఎస్.ఎం. ఈ . రుణాల లక్ష్యం రూ.115649.26కోట్లు ఉండగా, రూ.67312.17 కోట్లు (48.56శాతం)మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రాధాన్యత రంగ రుణాల లక్ష్యం రూ.121798.10 కోట్లు ఉండగా,రూ.65827.73 కోట్లు( 54.50 శాతం ),మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రణాళిక ప్రకారం మంజూరు చేయడం జరిగిందని,ప్రణాళిక ప్రకారం వివిధ రుణాలు మంజూరు చేయుచున్నందుకు బ్యాంకర్స్‌ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఐ. ఎల్‌డిఎం రెహమాన్, నాబార్డ్ డి.డి.ఎం. హర్ష రఘురామ్, ఎల్.డి.ఎం. నరసింహమూర్తి,వివిధ వాణిజ్య,సహకార,ఆర్.ఆర్.బి. బ్యాంకుల కంట్రోలర్స్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా ఆసరా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

- కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణి
- దివ్యాంగులకు ఇండ్లు మంజూరుకు కృషి : మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలికి చెందిన సందర్భంగా మానవతా ఆసరా ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నేరేడ్ మెట్ అంబేద్కర్ భవన్ లో దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కేంద మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ హజరై, 100 మంది దివ్యాంగులకు దుప్పట్లు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. గతంలో లక్ష మందికి ఇండ్ల స్థలాలు ఇప్పించానని, ఇప్పుడు దివ్యాంగు లకు ఇండ్లు, కొత్త వారికి పెన్షన్స్ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మానవతా అసరా ట్రస్ట్ డైరెక్టర్ సిలుముల క్రిష్ణ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా గత కొన్ని సంవత్స రాలుగా అనేక సేవా కార్యక్రమాలను అందజేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పేదలు, దివ్యాంగులు, వృద్దుల సంక్షేమం కోసం తమ సేవా సంస్థ పని చేస్తుందన్నారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్ మాట్లాడుతూ..గత ఎన్నికల సమయంలో దివ్యాంగులకు, వృద్ధులు,వితంతవులకు ప్రస్తుతం ఇచ్చేదాని కన్నా రెండు వేలు రూపాయలు పెంచి పెన్షన్లు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆ హామీని నెరవేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.దివ్యాంగుల కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయక సహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా ఆసరా ట్రస్ట్ కార్యదర్శి ఎం.దుర్గేష్, సహాయక కార్యదర్శి పి.విష్ణు, సభ్యులు బి.స్వామి, సూరంపల్లి అంజ య్య, అంబేద్కర్ భవన్ అధ్యక్షుడు పి.శ్రీనివాస్, బిఎస్ పి పార్టీ మల్కాజిగిరి ఇంచార్జ్ గౌతంరాజ్, గంధం ఎల్లం, రైల్వే నర్సింహా, టిడిపి నాయకులు బత్తిని నర్సింహా గౌడ్, వీహెచ్ పిఎస్ మహిళ అధ్యక్షురాలు ఎన్.శాంతాబాయి, సీత మహా లక్ష్మి, శాంతికుమారి, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# డా. తెన్నేటికి ఘన నివాళి!...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : స్వర మాధురి అధ్యక్షురాలు సాయి పావని ఆధ్వ ర్యంలో రచయిత్రి వంశీ అధినేత డాక్టర్ తెన్నేటి సుధాదేవికి ఘన నివాళి అర్పించారు. యువ కళావాహిని అధినేత లంకా లక్ష్మీ నారా యణ / గాయనీ గాయకులు నివాళులు అర్పించారు.

## రావులపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 3)ః ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, సామాజిక కార్యకర్త, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు పాపగారి ఆశీర్వాదం అన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో రకరకాల శాఖాహారపు వంటలు సిద్ధం చేసుకుని పాఠశాలలోని తోటి విద్యార్థులకు వడ్డించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మంచి ఆహారపు అలవాట్లను విద్యార్థి దశ నుండే పెంపొందించుకోవాలన్నారు. విద్యార్థుల్లో చదువుతోపాటు తల్లిదండ్రులకు సహకారం అందించడం, వ్యాపారం మెలకువలు, స్వయం ఉపాధిలాంటి విషయాలపై అవగాహన పెంచుకుంటారన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDIONAL. JUNIOR CIVIL JUDGE CUM III ADDIONAL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL-MALKAJGIRI DISTRICT; AT :: MALKAJGIRI**
**O.S.No. 920 of 2025**

Between:-
Appam Rajamani & another ....**Plaintiffs**

**AND**

The Tahsildar, Kapra Mandal, Medchal Malkajgiri District & others. ....**Defendants**

To
All concerned Pleace take notice that the plaintiffs herein have filed the above Suit for Legal heirs in their favour as they are only legal heirs and Property Late **Appam Yadagiri** S/o Appam S. Ramaswamy before the honble III Addional junior civil judge cum III Addional judicial magistrate of first class At Malkajgiri Therefore the General public are here by informed that if any person or persons have got any objection or interest should appear and file the same before the above said honble Court on **19.12.2025 at 10.30 AM** Through counsel or in person filling which the matter will decided exparty.

**SUIT SCHEDULE PROPERTY**
Plot No.1587, forming Part of Sy. No.388, 407 & 408, admeasuring 165.77 Sq. Yards, or 138.58 Sq. Mtrs. Situated at Weaver's Colony, Bhavana Nagar, Dammaiguda Village & Gramapanchayath, Hamlet of Nagaram Village, under Kapra Mandal & Kapra Municipality, Ranga Reddy District (presently Medchal-Malkajgiri District) under S.R.O. Keesara and bounded by:- NORTH: Plot No.1610, SOUTH: 33' wide Road EAST: Neighbour's Land, WEST: Plot No.1588

// By Order of the Court //
**DURGAM SAINATH GOUD**
**B. NAVEEN KUMAR VARMA, D.SHIVA KUMAR GOUD, B.MAHESH,**
**Advocate's**
MOB.No:9666281819
Office address: H.No:1-1-29/154&159, Plot No.595A, EASTERN PART, WEAVER'S COLONY, BHAVANA NAGAR,KAPRA,MEDCHAL-MALKAJGIR DIST-500062

**IN THE COURT OF THE HONBLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**
O.S.NO: 4991 OF 2025

Between:
1. Bandameedi Sadguna, W/o Late B. Jacob, Age:60 yrs Occ: Household, R/o 17-1-376/64, New Santosh Nagar, Yadagiri Theater, Saidabad, Hyderabad-59
2. B Mani Prasad, S/o Late B. Jacob, Age 42 yrs Occ Pvt Emply, R/o 17-1-376/64, New Santosh Nagar, Yadagiri Theater, Saidabad, Hyderabad-59
3. B Jasmine Flora, D/o Late B. Jacob, Age 36 yrs Occ Pvt Emply, R/o 17-1-376/64, New Santosh Nagar, Yadagiri Theater, Saidabad, Hyderabad-59
4. B Reema Rebeka @ Sonala Reema Rebeka, D/o Late B. Jacob, W/o. Sonala Kiran Kumar, Age 40 yrs Occ Household, R/o EWSH 89,New Santosh, Nagar, Saidabad, Hyderabad-59 ...Plaintiffs

AND

1. The Tahsildhar Saidabad Mandal, Hyderabad.
2. All others Concerned ..Defendants

To:-
All others Concerned
This is to bring to your notice that the above-named Plaintiffs have filed SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGALHEIRS OF THE DECEASED LATE B JACOB,vide O.S. No. 4991 of 2025, on the file of The XIX Junior Civil Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on 05-01-2026 at 10:30 AM. It is hereby informed those having any claims/ objection, may bring their objections before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/- **THOMAS LLOYD, GAURAV KWATRA, SHAIK ATHAR PARVEZ, T. SESHAGIRI &SYED MUDASSAR NAZAR**
Advocates
# 5-9-314/1, First Floor, St. Joseph, Cathedral, Gunfoundry, Hyderabad-1, Cell: 9849179263

**IN THE COURT OF HON'BLE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
O.S No. 5001 of 2025

Between:
Indur Raghunathand others ...Plaintiffs

AND

MRO, Nampally Mandal and another ...Defendants

To,
ALL CONCERNED (Defendant No. 2)
Take notice that plaintiffs have filed abovesuit O.S No. 5001of 2025on the file of Hon'ble III Junior Civil Judge, City Civil Court, Hyderabad seeking Decree of Declaration with respect to schedule property mentioned herein against defendants and Hon'ble Court was pleased to permit plaintiffs to publish case summons through this newspaper against Defendant No. 2i.e., All Concerned. Take further notice that above casei.e., O.S No. 5001 of 2025 is posted on 05th January, 2026and Hon'ble Court directed -- All Concerned to appear in person or through Advocate on said date at 10:30 a.m. and if failed to do so will be said ex-parte and matter will be decided according to law and procedure.

SUIT SCHEDULE PROPERTY
All that house property bearing H.No. 4-1-788, admeasuring 20 square yards situated at Tuljaguda, Mozamjahi Market, Nampally Mandal, Hyderabad and bounded by:North: Neighbours South :Lane, East: Neighbours, West: Neighbours

// BY ORDER OF COURT //
**SUDHAKAR RAO KULKARNI** (TS/80-A/1977)
**RAJESH KULKARNI** (TS/963/2010)
**RAKESH KULKARNI** (TS/1258/2016)
ADVOCATES
H.No. 5-1-193, Jambagh, Hyderabad - 01, Cell:9959360401, 7799116901, 9885792197

# శ్రీ కాంతాచారి త్యాగం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది

## శ్రీ కాంతాచారి స్ఫూర్తితో బిసి రిజర్వేషన్ల సాధన కోసం పోరాడుదాం

## 42శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅమరుడు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని, శ్రీ కాంతాచారి అమరత్వం తర్వాత తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని 42 శాతం బిసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చిరంజీవులు గుర్తు చేశారు. ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ మలిదశ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి విగ్రహం వద్ద పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాంతాచారి త్యాగం విధ్యార్ధులను, యువతను, రైతులను, కార్మికులను ఒకే లక్ష్యానికి కట్టి పడేసిందని తద్వారానే ప్రత్యేక రాష్ట్ర కల సాకారం అయింది, కానీ 42 శాతం రిజర్వేషన్ హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బిసిలను మోసం చసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో బిసిలకు 42 శాత o రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీని విస్మరించడాన్ని చిరంజీవులు తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎంపిలకు ప్రధాని మోడీతో భేటీ అయ్యేందుకు సమయం దొరుకుతుంది కానీ బిసిల 42 శాతం రిజర్వేషన్ కోసం అపాయింట్‌మెంట్ మాత్రం దొరకడం లేదన్నారు. ఇదేనా కామారెడ్డి డిక్లరేషన్ అని ఆయన ప్రశ్నించారు. గత రెండు సంవత్సరాలుగా బిసి కార్పోరే షన్‌కు ఒక్కరూపాయి కూడా విడుదల కాలేదని, ఇంత కక్ష్య బిసిలపై ఎందుకు అన్నారు. కొత్తగా నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు అవకాశాలు ఇవ్వలేదని, బిసి ల జాబితాలతో రాజకీయాలు ఆడటం ఆపాలని సూచించారు. తమిళనాడు మాదిరిగా రిజర్వేషన్ 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిలు మేల్కొని శ్రీ కాంతాచారి స్ఫూర్తి తమిళనాడు తరహాలో రిజర్వేషన్లను 9వ షెడ్యుల్‌లో చేర్చి రాజ్యాంగబద్ధంగా సాధించుకోవాలని ఈ సందర్భంగా చిరంజీవులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటెలెక్చువల్స్ ఫోరం రాష్ట్ర కో ఆర్డినేటర్ డా. అవ్వారు వేణుకుమార్, పిడికిలి రాజు, వేముల కొండల్‌గౌడ్, కె.వి గౌడ్, పెద్ది జగదీష్ నాయక్, వీరమల్ల రమేష్‌గౌడ్, సిలివేరు నాగరాజు ప్రజాపతి, దుర్గయ్యగౌడ్, బైరు శేఖర్, గంగపుత్ర తెలంగాణ ఉద్యమకారులు శ్యాంసుందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 1117 నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చెయ్యాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ - ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం

సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి బహిరంగ లేఖను రాశారు. ఈ మేరకు బుధవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తమను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి పదేళ్లు కాలయాపన చేసే మోసం చేసిందన్నారు. ఓయూలో పనిచేస్తున్న 1117 మంది కాంట్రాక్టు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 7న రాష్ట్ర ముఖ్యమంత్రి ఓయూకు రానున్నట్లు వస్తున్న వార్తల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి కాంట్రాక్టు ఉద్యోగుల తరపున ఘన స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. ఎటువంటి భద్రత, బెనిఫిట్స్ లేకుండా ఎన్నో ఏళ్లుగా ఓయూలో పనిచేస్తున్నామని తెలిపారు. చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చినప్పుడు తమను రెగ్యులరైజ్ చేస్తున్నట్లు అధికారికంగా



ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో తమను మోసం చేయకుండా, తమను క్రమబద్ధీకరించి తమ కుటుంబాల జీవితాల్లో వెలుగు నింపాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యారాల రాజేష్, జనరల్ సెక్రెటరీ డాక్టర్ ఏ అంజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, కన్వీనర్ డాక్టర్ వీరేశం, కో కన్వీనర్ సి.శ్రీనివాస్ పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

# హోటళ్లు, లాడ్జీలకు బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి కీలక ఆదేశాలు

## భద్రతా నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ప్రజా భద్రతను పెంపొందించడం, చట్టపరమైన నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం లక్ష్యంగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక కీలక సమావేశం నిర్వహించారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాలానగర్ డివిజన్‌లోని హోటళ్లు, లాడ్జిల యజమానులు, నిర్వాహకులు, ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను నిరోధించడానికి హోటల్ యాజమాన్యాలు, స్థానిక పోలీసుల మధ్య సమన్వయం తప్పనిసరి అని ఏసీపీ నరేష్ రెడ్డి నొక్కి చెప్పారు. అనంతరం ఏసీపీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. అతిథుల వివరాలు (విసిటర్, గెస్ట్ రిజిస్టర్) పక్కాగా నమోదు చేసి, వాటిని రోజువారీగా స్థానిక పోలీసులకు సమర్పించాలి. అతిథుల నుంచి చెల్లుబాటు అయ్యే గుర్తింపు ధ్రువీకరణ పత్రాలను సేకరించాలిని. తగినంత బ్యాకప్‌తో కూడిన పటిష్టమైన సీసీటీవీ కెమెరాల వ్యవస్థను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. మైనర్లకు రూమ్ కేటాయించటం పై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. హోటల్ ప్రాంగణంలో ఏవైనా పెద్ద కార్యక్రమాలు, సమావేశాలు లేదా శిక్షణా తరగతులు నిర్వహించాలంటే పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చి తగిన అనుమతి తీసుకోవాలన్నారు. పటిష్టమైన సెక్యూరిటీ స్కానర్లు, శిక్షణ పొందిన సెక్యూరిటీ గార్డుల వ్యవస్థతో కూడిన తగినంత భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోటళ్లు, లాడ్జిల ప్రాంగణంలో వ్యభిచారం లేదా మాదకద్రవ్యాల అక్రమ రవాణాతో సహా ఎటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడకూడదని ఏసీపీ నరేష్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. ప్రజా భద్రతకు ముప్పు కలిగించే ఏదైనా నిర్లక్ష్యం లేదా ఉల్లంఘన జరిగినట్లయితే, సంబంధిత యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. అన్ని సంస్థలు చట్టానికి అనుగుణంగా, బాధ్యతాయుతంగా పనిచేయాలి," అని ఏసీపీ స్పష్టం చేశారు. ఈ సమావేశం ద్వారా అన్ని సంస్థలు చట్టపరమైన నిబంధనలు, భద్రతా ప్రోటోకాల్‌లను కచ్చితంగా పాటించాలని, తద్వారా డివిజన్ పరిధిలో సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించాలని బాలానగర్ పోలీసులు కోరుతున్నారు.ల

# ఆలయాల పురోభివృద్ధికి సంపూర్ణ సహకారం

## కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

## ఘనంగా 'సిద్ధి వినాయక ఆలయ' ముఖద్వారాన్ని ప్రారంభోత్సవం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆలయాల ఆధ్యాత్మిక చింతన నిలయాలు అని వాటి పురోభివృద్ధికి తన సంపూర్ణ సహా కారం ఉంటుందని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. బుధవారం ఆమె, గౌతం నగర్ డివిజన్ పరిధిలోని యాదవనగర్ లో గల 'సిద్ధి వినాయక ఆలయ' ముఖద్వారాన్ని ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంపూర్ణ సహాకారంతో గౌతంనగర్ డివిజన్ లోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేశానని చెప్పారు. ఆలయ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు అయితేనే దానికి సార్ధకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జలమండలి ఉన్నతాధికారులతో ఎండీ జూమ్ మీటింగ్

## తాగునీరు, సీవరేజ్ సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని అశోక్ రెడ్డి ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : నగరంలో ఎలాంటి తాగునీరు, సీవరేజ్ ఇబ్బందులు లేకుండా అన్ని రకాలుగా ముందస్తు చర్యలు చేపట్టాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఉన్నతాధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. నెలవారీ నిర్వహించే ఈ మీటింగ్ లో పలు కీలక సూచనలు, ఆదేశాలిచ్చారు.నగరంలోని అన్ని ప్రధాన రహదారులపై ఎటువంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా వాటర్ లీకేజీలు, సివరేజీ ఓవర్‌ఫ్లోలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అన్ని ముఖ్య ప్రాంతాల్లో మ్యాన్‌హోల్ మూతలు పరిశీలించి అవసరమైన చోట్ల మరమ్మత్తులు చేయించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే మ్యాన్ హోళ్ల నుంచి తీసిన వ్యర్థాలను (సిల్ట్) ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. ఎయిర్ టెక్ యంత్రాలు, సిల్ట్ కార్ట్ వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఎంసీసీ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. కలుషితనీరు సమస్యలను పరిష్కరించడానికి ప్రాముఖ్యతనివ్వాలి సూచించారు. పగటి పూట ప్రధాన రహదారుల్లో ఏదైనా సమస్యలు పరిష్కరానికి చేపట్టే మరమ్మతులతో ట్రాఫిక్ ఆటంకం కాకుండా.. రాత్రిపూట పనులను చేపట్టాలని సూచించారు.

# దివ్యాంగ కళాకారులకు పాఠశాల విద్యాశాఖలో ఉపాధి అవకాశాలు ఇవ్వాలి

## డాక్టర్. పద్మావతి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : దివ్యాంగులైన కళాకారులను విద్యాశాఖ పరిధిలోకి తీసుకోవాలని వివిధ శాఖల్లోనూ దివ్యంగా కళాకారులకు ఉపాధిని కల్పించాలని 3సార్లు రాష్ట్రపతి అవార్డు పొందిన పద్య నాటక సంగీత కళాకారిణి డాక్టర్. పద్మావతి పేర్కొన్నారు.నిరంతర శాశ్విత ప్రాతిప ాదికన దివ్యంగులకు చట్టాలు కల్పించిన హక్కులను నూరు శాతం అమలు అయ్యేలా చూడాలని పద్మావతి కోరారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈమెరకు చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. దివ్యంగా కళాకారులకు పాఠశాల విద్య వయోజన విద్య కళాశాల విద్య యూనివర్సిటీ ల్లో దివ్యంగా కళాకారులను వివిధ కెటగిరీల్లో ఉపాధి అవ కాశాన్ని ఇవ్వాలని పద్మావతి ఓ ప్రకటనలో కోరారు.ప్రపంచ దివ్యంగుల దినోత్స వం ను పురస్కరించుకుని ఆమె ఈ ప్రకటనలో తెలిపారు.10 లేదా నెల రోజుల పాటు దివ్యాంగుల దినోత్సవాలను మొక్కుబడిగా జరపడంతో సరిపెట్టకుండా దివ్యంగా కళాకారులకు శా శ్వి త ప్రాతిపదికన ఉపాధి అవకాశాలు ఇవ్వాలని అలా చేయడం వల్ల విద్యార్థులకు స్ఫూర్తి కలుగుతుందని ఒత్తిడి ఆత్మ న్యూనత లనుండి విద్యార్థులు వైదొలగి తమ జీవితాలను మెరుగు పర్చుకుంటారని పద్మావతి పేర్కొన్నారు.

# మల్కాజిగిరిలో తెలంగాణ ఉద్యమకారులది కీలక పాత్ర

**కష్టాలలో ఉంటే కంటికి రెప్పలా కాపాడుకుంటా : మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు**

**గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన నయూమ్ ఖాన్‌కు రూ 2 లక్షల ఆర్థిక సహాయం అందించిన మైనంపల్లి హన్మంతరావు**







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో మల్కాజిగిరిలో తెలంగాణ ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని, వారిలో ఎవరైనా కష్టాలలో ఉంటే కంటికి రెప్పలా తాను కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేశారు. మల్కాజిగిరికి చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు నయీమ్ ఖాన్ కు ఇటీవల హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఆయనను వైద్య చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు వెంటనే యశోద ఆసుపత్రికి తీసుకుని వెళ్ళారు. బాధితుడు అక్కడే వైద్య చికిత్స పొందుతున్నాడు. సమా చారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్ ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు బుధవారం యశోద ఆసుప త్రికి తరలివెళ్ళి బాధితుడిని పరామర్శించారు. ఈ సందర్భంగా నయీమ్ ఖాన్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మానవత్వంతో స్పందించి నయూమ్ ఖాన్ ఆపరేషన్ నిమిత్తం మైనంపల్లి, తన స్వంతంగా రూ 2 లక్షల నగదును ఆర్థిక సహా యంగా అందజేశారు. అంతే గాకుండా బాధితుడికి ఆసు పత్రిలో అయ్యే మొత్తం వైద్య ఖర్చులను కూడా తానే భరిస్తానని ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంత రావు, కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి నయూమ్ ఖాన్ ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. మెరుగై న వైద్య చికిత్సను అందజేయాలని ఆయన కోరారు. అనంతరం మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ మల్కాజిగిరిలో ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక కష్టాలలో ఉంటే తప్ప కుండా తన వంతు సహాయం అందజేస్తానని చెప్పారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నయూమ్ ఖాన్ ఎంతో చురుకుగా పని చేశారని, ఇలాంటి చురుకైన నాయకులకు తాను ఎల్లవేళలా అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. కష్టాలలో ఉండే తెలంగాణ ఉద్యమకారులైనా , కాంగ్రెస్ పార్టీ నాయకులైనా, కార్యకర్త లైనా ఎవరికి, ఎప్పుడు ఏ కష్టం వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా గాని లేదా తన స్వంతంగా గాని ఆర్థికంగా సహాయం చేస్తానని మైనంపల్లి హన్మంతరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, గఫూర్, పోతుల వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అపోలో క్యాన్సర్ సెంటర్స్‌లో 'టేమ్ ద ఫైర్!' - ప్రోస్టేట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం విజయవంతం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అపోలో క్యాన్సర్ సెంటర్స్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రోస్టేట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమం 'టేమ్ ద ఫైర్!' విజయవంతంగా ముగిసింది. పురుషుల్లో సాధారణంగా కనిపించే ప్రోస్టేట్ క్యాన్సర్‌ను ప్రారంభ దశలోగుర్తించడం ఎంత ముఖ్యమో ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం. కార్యక్రమాన్ని డాక్టర్ ఆర్. శ్రీనాథ్ భారద్వాజ్ ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథి గా విచ్చేసిన శ్రీ విక్రమ్ సింగ్ మాన్, డైరెక్టర్ జనరల్, తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ %ಡ% సివిల్ డిఫెన్స్ డిపార్ట్‌మెంట్, ప్రముఖులైన డాక్టర్ పి. విజయానంద్ రెడ్డి, డైరెక్టర్, అపోలో క్యాన్సర్ సెంటర్స్, డాక్టర్ సంజయ్ కుమార్ అద్దల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బం గా డాక్టర్ విజయానంద్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రోస్టేట్ క్యాన్సర్ ఓ సైలెంట్ కిల్లర్ లాంటిదని దీనిని ప్రారంభ దశలో గుర్తించకపోతే పెద్ద ప్రమాదంని కానీ ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయగలిగేదని అన్నారు. ఈ సందర్బంగా పలువురు అపోలో కాన్సర్ సెంటర్ వైద్య నిపుణులు మాట్లాడుతూ డా. సంజయ్ కుమార్ అద్దల ప్రారంభ దశలో పరీక్షల ప్రాధాన్యాన్ని వివరించారు. డా. అశ్విన్ ఎం. షా ప్రోస్టేట్ క్యాన్సర్ ముఖ్య లక్షణాలను తెలియజేశారు.

డా. ఎస్.వి.ఎస్.ఎస్. ప్రసాద్ తాజా చికిత్సా పద్ధతులపై మాట్లాడారు. ప్రారంభ పరిశీలన ప్రాముఖ్యత, హెచ్చరిక లక్షణాలు మరియు ఆధునిక చికిత్సా విధానాలపై వివరించారు. ఈ సందర్బంగా క్యాన్సర్‌ను జయించిన మిస్టర్ సుధాకర్, మిస్టర్ వేణుగోపాల్ తమ అనుభవాలను పంచుకుని, సమయానికి చేసిన స్క్రీనింగ్ తమ ప్రాణాలను రక్షించిందని చెప్పారు.

క్యాండిల్ లైటింగ్, బ్లోయింగ్ కార్యక్రమాన్ని ప్రధాన అతిథి విక్రమ్ సింగ్ మాన్ ప్రారంభించారు. 50 ఏళ్లు పైబడిన పురుషులు, కుటుంబంలో చరిత్ర ఉన్నవారు తప్పనిసరిగా నిరంతర స్క్రీనింగ్ చేయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మిస్టర్ తేజస్వీ రావు వీరపల్లి, రీజినల్ సీఈఓ, అపోలో హాస్పిటల్స్ (ఏపీ %ಡ% తెలంగాణ) మాట్లాడుతూ, "అవగాహనే రక్షణకు మొదటి అడుగు. క్యాన్సర్‌ను ముందే అరికట్టేందుకు ప్రతి ఒక్కరికీ అవసరమైన జ్ఞానం, వైద్య సేవలు అందించడం అపోలో లక్ష్యం" అన్నారు. చివరగా డా. నిఖిల్ సురేష్ ఘడియపాటిల్ ధన్యవాదాలు తెలిపారు. అపోలో క్యాన్సర్ సెంటర్స్ భవిష్యత్తు లో కూడా క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించేందుకు కార్యక్రమాలను మరింత బలోపేతం చేయనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించింది.

## హైకోర్టు న్యాయవాది గోపిరెడ్డి బల్వంత్ రెడ్డికి సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ దినోత్సవం ముగింపోస్తవాలను పురస్కరించుకొని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈనెల 6 ఉదయం 10 గంటలకు అబిడ్స్, బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ ఏ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేస్తారని, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య పల్లి నంద ప్రత్యేక అతిధులుగా విచ్చేసి ప్రసంగిస్తారని తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నేడు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తులు జస్టిస్వి లక్ష్మణ రెడ్డి, జస్టిస్ వామన్ రావు, జస్టిస్ ఎం ఎస్ కె జైపాల్, జస్టిస్ జి షాంప్రసాద్, జస్టిస్ బి చంద్రకుమార్, జస్టిస్ సి వై . సోమయాజులులతోపాటు ప్రముఖ హైకోర్టు న్యాయవాది శ్రీ గోపిరెడ్డి బల్వంత్ రెడ్డి కూడా సన్మానం చేస్తున్నామని, తెలిపారు, గత 30 సంవత్సరాలుగా భగవంతు రెడ్డి ప్రజా సమస్యలపై వారి హక్కుల పైన ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు గతంలో ఎన్నో సంస్థల ద్వారా ఎన్నో పురస్కారాలు అందుకున్నారు. న్యాయవాదిగా హైకోర్టులో సేవలందిస్. వీరితోపాటు హైకోర్టు సీనియర్ అడ్వకేట్ శ్రీ వినోద్ కుమార్ దేశ్పాండే, గోపిశెట్టి బల్వంత్ రెడ్డి, సబియా సుల్తానా, సి పందరి, ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల సీనియర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి, సుల్తాన్ రూమ్ న్యాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి కౌసర్ ఫాతిమా తో పాటు ప్రముఖ విద్యావేత్త డాక్టర్ శ్రీమతి పి పద్మావతి లను సన్మానిస్తున్నట్లు తెలిపారు.

### వార్డు కార్యాలయంలో మహిళా సంఘాలతో

## సమావేశమైన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: నామాలగుండు వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ సామల హేమ మహిళా సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఆరోగ్య సేవలు, పిల్లల విద్య, గృహ సమస్యలు, భద్రత వంటి అంశాలను ప్రస్తావించారు. మమిళలు చెప్పిన ప్రతి అంశాన్ని కార్పొరేటర్ సామల హేమ దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పరిష్కారాలు చూపిస్తామని భరోసా ఇచ్చారు. మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదు. ప్రతి మహిళ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తాను అని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూసిడి అధికారిని ధను శ్రీ మహిళ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# గోడ నిర్మిస్తాం



ముషీరాబాద్ఫమేజర్ న్యూస్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ గంగపుత్ర సంఘం స్మశాన వాటిక గోడ కూలిపోవడంతో జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి స్మశాన వాటిక గోడ పునర్ నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ గారు, బి ఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జైసింహ, గంగపుత్రం సంఘం ప్రెసిడెంట్ జగన్, క్యాషియర్ పూస శ్రీరాములు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దీన్ దయాల్ రెడ్డి, మీసాల ప్రసాద్, గోరకనాథ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# షోలేకు గోల్డెన్ జూబ్లీ

**4కే డిజిటల్ వెర్షన్‌ను తిరిగి విడుదల చేయనున్న సినీపోలిస్!**




హైదరాబాద్, జూబ్లీహిల్స్ న్యూస్: భారతదేశంలో అంతర్జాతీయ ప్రదర్శనశాలల ప్రవేశానికి మార్గదర్శకంగా నిలిచిన సినీపోలిస్ ఇండియా , భారతీయ చలనచిత్ర చరిత్రలో మైలురాయిగా నిలిచిన 'షోలే' సినిమా స్వర్ణోత్సవ వేడుకలను ప్రకటించింది. ఈ సందర్భంగా ఈ క్లాసిక్ చిత్రాన్ని దేశవ్యాప్తంగా థియేటర్లలో 4%ఖ% రి-రిలీజ్ చేయనుంది. విడుదల తేదీ: 1975 క్లాసిక్ అయిన 'షోలే' సినిమా డిసెంబర్ 12 నుండి దేశంలోని ఎంపిక చేసిన సినీపోలిస్ సినిమా హాళ్లలో ప్రదర్శించబడుతుంది. ప్రత్యేకత: ఈ సినిమా ఒరిజినల్ అన్‌కట్ వెర్షన్‌లో, 4%ఖ% డిజిటల్‌గా రీమాస్టర్ చేయబడి ప్రదర్శించబడుతుంది. ధర్మేంద్రకు మద్దతు: ఈ సందర్భంగా 'వీరు' పాత్ర పోషించిన లెజెండరీ నటుడు ధర్మేంద్ర ఆరోగ్యంపై ప్రేక్షకులలో ఉన్న సెంటిమెంట్‌ను, ప్రార్థనలను సినీపోలిస్ ప్రస్తావించింది. ఆయనకు నిరంతర బలం, మంచి ఆరోగ్యం కలగాలని సినీపోలిస్ ఆకాంక్షించింది.తరాలకు వారసత్వం: సినిమా గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో భాగం కావడం తమకు దక్కిన గౌరవంగా సినీపోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దేవాంగ్ సంపత్ తెలిపారు. "షోలే సినిమా భారతీయ ప్రేక్షకులను ఐదు దశాబ్దాలుగా ప్రభావితం చేస్తూ, మన సంస్కృతికి ఒక రూపాన్ని ఇచ్చింది. ఈ చిత్రం పాత తరానికి వెచ్చని జ్ఞాపకాలను తిరిగి తీసుకురావాలని, కొత్తగా చూసేవారికి అద్భుతమైన అనుభూతిని ఇవ్వాలని ఆశిస్తున్నాము" అని ఆయన అన్నారు. సాంస్కృతిక ప్రాముఖ్యత: 'గబ్బర్' చెప్పే "కిత్నే ఆద్మీ థే?" డైలాగ్ నుండి జై, వీరుల స్నేహం వరకు, 'షోలే' భారతీయ సాంస్కృతిక జ్ఞాపకశక్తిని తీర్చిదిద్దింది. ఈ సినిమాను తాతలు, తల్లిదండ్రులు, యువ ప్రేక్షకులు తక్షణమే గుర్తించగలరు. బృందావనంలో కలిసి సినిమా చూసే అనుభవాన్ని ప్రేక్షకులు తిరిగి ఆస్వాదించడానికి ఇష్టపడుతున్న తరుణంలో, ఈ క్లాసిక్ సినిమా తిరిగి విడుదల కావడం ఒక ముఖ్యమైన అవకాశం.

# హిందూ దేవుళ్లపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు హేయం

● హిందువులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి ● బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

● వనస్థలిపురంలో రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతీయ జనతా పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కాటం క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం వనస్థలిపురం రెడ్ ట్యాంక్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ ఒక వర్గానికి కొమ్ము కాస్తు హింధూ దేవుళ్ల మీద అనుచిత వాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరును హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని, తక్షణమే రేవంత్‌రెడ్డి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ చిట్టిప్రోలు రవికుమార్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఇంకా జూబ్లిహిల్స్ ఎన్నికల ప్రచారం మత్తులోనే ఉండి, యంఐయం దోస్తీని మర్చిపోలేకపోతున్నాడని, రాష్ట్రంలో సర్పంచ ఎన్నికల వేళ హిందూ దేవుళ్లను కించపరుస్తూ మాట్లాడడం ఏఒక్క హిందువు కూడా జీర్ణించుకోలేని పరిణామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నూతి శ్రీనివాస్, సీనియర్ నాయకులు నాయిని శ్రీకాంత్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఆది నరసింహారావు, అరుణ్‌జోగి, చీలా రోజ, ఉపాధ్యక్షులు దాసోజు దయాకర్‌చారి, వెంకటేష్ స్వామి, కార్యదర్శి పోరెడ్డి రామిరెడ్డి, ట్రెజరర్ అశోక్‌కుమార్‌వాగ్మోడు, సీనియర్ నాయకులు జాలాది రాజేష్ బాబు, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్‌రెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు కుంచ అనిల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అలంపల్లి మాధవి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు దేప శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు చందర్ పవర్, యువ మోర్చా అధ్యక్షులు నీళ్ల హరిచరణ్‌గౌడ్, సీనియర్ నాయకులు వీర స్వామి గౌడ్, ఓబిసి మోర్చా మాజీ అధ్యక్షులు అలువాల మధుకర్‌గౌడ్, సీనియర్ నాయకులు బగీరథ, మహిళా మోర్చా నాయకురాలు సవిత, సదాలక్ష్మి, నీరజ, పద్మ, రాధిక, రాజేశ్వర్‌రావు, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాయకుడను కాదు సేవకుడను

● ఎన్నుకున్న ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా పని చేస్తా ● బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం, సచివాలయనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి సత్కార సభ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు, సంక్షేమ సంఘం సభ్యులు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనమునకు నూతన రంగులు వేయించాలని కోరిన వెంటనే తన సొంత నిధులతో రంగులు వేయించడం పట్ల తామంతా కృతజ్ఞులుగా ఉంటామన్నారు. అనంతరం కాలనీలో కొంత మేర భూగర్భ డ్రైనేజీ మరమ్మతు పనులు, మరికొన్నిచోట్ల రోడ్ల నిర్మాణం చే పట్టాలని కోరుతు కార్పోరేటర్‌కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కార్పోరేటర్ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేసే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. తాను నాయకుడను కాదు ప్రజా సేవకుడను అని ఎన్నుకున్న ప్రజలకు తన వంతు సేవ చేయడమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. కార్యక్రమంలో సచివాలయనగర్ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షులు బసవయ్య, కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సాంబశివరావు, అసోసియేషన్ సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు కూర్మారావు, సీనియర్ సిటిజన్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నరసరాజు, కాలనీ ప్రధాన కార్యదర్శి




బాల్‌రెడ్డి, కాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం సభ్యులు, సంక్షేమ సంఘం, సొసైటీ సభ్యులు, మహిళలు, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జైపాల్‌రెడ్డి, పవన్‌రెడ్డి, నాయకులు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, నరసింహారెడ్డి, సుధీర్, మధుసూదన్, బిజెవైఎం అధ్యక్షులు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌ను సేఫ్‌రాబాద్ మార్చేందుకు యమలోకం వీడి భూలోకానికి వచ్చిన యమధర్మరాజు

### సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినూత్న రోడ్ సేఫ్టీ కార్యక్రమానికి నాంది



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ను సేఫరాబాద్ మార్చాలనే లక్ష్యం... రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న సప్త పాపాలను అరికట్టేందుకు యమలోకం నుంచి నేరుగా యమధర్మరాజును రంగంలోకి దింపారు. యమలోకం నుంచి కొన్ని రోజులు సెలవు తీసుకొని యమధర్మరాజు భూలోకానికి వచ్చాడు. యమలోకంలో అకాల మరణాల వల్ల సరైన సదుపాయాలు కల్పించలేకపోతున్నందుకు అకాల మరణాలను అపాలనే తీవ్రమైన ఆకాంక్షతో హైదరాబాద్ లోని ప్రతి జంక్షన్ లో ఒక రోజు ప్రత్యక్షమై హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోని వారికి తగిన బోధన చేసి, అకాల మరణాలను ఆపాలనే కృతనిక్షయంతో భూలోకానికి వచ్చిన యమధర్మరాజు బుధవారం సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రసూల్పురా జంక్షన్లో ఏర్పాటుచేసిన అవగాహ కార్యక్రమంలో యమధర్మరాజును మొదటి విడతగా అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సర్వేజనా ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఎ.వి. గురవారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం నగరంలోని 365 ప్రధాన జంక్షన్లు (కూడళ్లు) ఎంచుకొని సంవత్సరం పాటు రహదారి భద్రతను ఒక దీక్షతో కొనసాగించి, అకాల మరణాలను తగ్గించి హైదరాబాద్ ను సేఫరాబాద్ మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.సప్త పాపాలు అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం, సిగ్నల్ జెంపింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, సీటు బెల్టు వేసుకోకపోవడం, హెల్మెట్ ధరించకపోవం వల్లే మన దేశంలో ప్రతి మూడు నిమిషాలకు ఒకరు రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారు. ప్రపంచంలో ఉన్న వాహనాలతో పోలిస్తే ఇండియాలో ఒక శాతం మాత్రమే కాని ప్రపంచంలో జరిగే రోడ్డు యాక్సిడెంట్లలో మరణిస్తున్న మరణాల్లో మన దేశం వాటా 16 శాతం ఉండటం బాధపడాల్సిన విషయమని డాక్టర్ గురవారెడ్డి తెలిపారు. అమెరికాలో మన దేశం కంటే నాలుగు రెట్లు ఎక్కువ యాక్సిడెంట్లు జరుగుతున్నా. ఇండియాలో నాలుగు రెట్లు ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని ఇందుకు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం కారణమని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ డ్రైవ్ చేస్తే 60 శాతం మరణాలను అడ్డుకోవచ్చని తెలియజేయడంతో పాటు అందరిలో అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సర్వేజనా ఫౌండేషన్ సీఈఓ రిటైర్డ్ ఐఎఎస్, డాక్టర్ బి. జనార్ధన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సర్వేజనా ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలను తెలిపారు. అనంతరం రసూల్పురా జంక్షన్ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సికింద్రాబాద్ జీహెచ్ఎంసి జోనల్ కమీషనర్ రవికిరణ్, నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సర్వేజనా ఫౌండేషన్ సభ్యులు వంశీ మోదుగుల, రాం మంజీరి పాల్గొన్నారు. యమధర్మరాజు వేషధారణలో అర్జున్ రావు యమపాశంతో సప్తపాలపై అవగాహన కల్పించారు.



# వృద్ధాశ్రమంలో ఉచిత మెడికల్ క్యాంప్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃయం.వై.జి సేవా సమితి ఆద్వర్యంలో బుధవారం వనస్థలిపురంలోని వృద్ధాశ్రమంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కామినేని ఆసుపత్రి వారి సహకారంతో వృద్దులకు బిపి, షుగర్, జనరల్ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు కూడా పంపిణీ చేసినట్లు కుంచ సాయికిరణ్‌గౌడ్, ఓల్డేజ్ హోమ్ ఫౌండర్ శంకర్ తెలిపారు.

## మీనాక్షి నటరాజన్‌తో హైదరాబాద్ కాంగ్రెస్ నేతల భేటీ



చార్మినార్, మేజర్ న్యూస్: ఏఐసీసీ తరపున తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జ్ గా ఉన్న మీనాక్షి నటరాజన్ ను హైదరాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ తోపాటు పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఇటీవల నూతనంగా హైదరాబాద్ డీసీపీ అధ్యక్షులుగా నియమితులైన సయ్యద్ ఖలీద్ సైఫుల్లా తోపాటు బహదూర్‌పురా, చార్మినార్, యాకత్‌పురా అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు పులిపాటి రాజేష్ కుమార్, ముజీబ్ ఉల్లా షరీఫ్, కె. రవి రాజ్ తదితరులు మీనాక్షి నటరాజన్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలతోపాటు, పాతబస్తీకి చెందిన పార్టీ వ్యవహారాలు, పలు సమస్యలపై మీనాక్షి నటరాజన్ తో వారు చర్చించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ వారికి హామీ ఇచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో

# ఐదుగురికి జైలు శిక్ష

చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని ఫలక్నామా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో కోర్టు ఐదుగురికి జైలు శిక్షతోపాటు డ్రైవింగ్ లైసెన్సు సస్పెన్ష్ చేసింది. మొత్తం పది కేసులు కోర్టులో పరిష్కారం అయ్యాయి. వీటిలో ఐదుగురికి జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ లను కోర్టు సస్పెన్స్ చేసింది. మిగితా ఐదుగురికి జరిమానా విధించింది.

## బీపీసీఎల్ అవార్డు అందుకున్న శశాంక్ తివారి



చార్మినార్, మేజర్ న్యూస్: బీపీసీఎల్ ఆధ్వర్యంలో గత 50 ఏళ్లుగా పెట్రోల్ పంపులను నిర్వహిస్తూ వాహనదారులకు చక్కటి సేవలను అందజేస్తున్నందుకుగాను దేశవ్యాప్తంగా పెట్రోల్ పంపు నిర్వాహకులకు అవార్డులను అందజేశారు. బెంగళూరులో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో పాతబస్తీకి చెందిన శశాంక్ తివారికి పాతబస్తీ లోని బల్దియా పెట్రోల్ పంపు పార్టనర్ నిర్వాహకులుగా ఈ అవార్డు లభించింది. సోమవారం సాయంత్రం బెంగుళూరులో ఆల్ ఇండియా బీపీసీఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ శుభంకర్ సేన్ చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా శశాంక్ తివారి మాట్లాడుతూ.. వాహనదారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా స్వచ్ఛమైన నాణ్యత గల పెట్రోలు అందించడంలో ఉన్నత ప్రమాణాలు పాటించినందుకు తమకు ఈ అవార్డు వచ్చినట్లు భావిస్తున్నామన్నారు.

# పామాయిల్, లేబుల్స్ రోజువారీ పోషకాహారంపై పోషకాహార నిపుణురాలు సాక్షి లాల్వానీ కొట్టిపారేశారు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఏ వంట నూనెలు నిజంగా ఆరోగ్యకరమైనవి అనే దానిపై పెరుగుతున్న గందరగోళంతో, కొనసాగుతున్న పాడ్‌కాస్ట్ సిరీస్ భారతీయ కుటుంబాలు సమాచారంతో కూడిన, సైన్స్ ఆధారిత ఎంపికలు చేసుకోవడంలో సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుంది. వంట నూనె ఎంపిక, లేబుల్ రీడింగ్ మరియు సురక్షితమైన వంట పద్ధతుల గురించి రోజువారీ ఆందోళనలను స్పష్టం చేసే పోషకాహార నిపుణురాలు సాక్షి లాల్వానీని కలిగి ఉన్న ఎపిసోడ్. కొవ్వులు, పోషకాహారం భారతీయ వంటశాలలలో పామాయిల్ పోషించే ముఖ్యమైన పాత్రపై ఆధారాల ఆధారిత అంతర్దృష్టులతో సంబంధిత ఆహార సంభాషణలను ఎపిసోడ్‌లు మిళితం చేస్తాయి. మొదటి ఎపిసోడ్‌లో, సాక్షి పామాయిల్ యొక్క ప్రాథమికాలను వివరిస్తుంది, ఇది ఆయిల్ పామ్ చెట్టు పండు నుండి సేకరించిన మొక్కల ఆధారిత నూనె. పామ్ ఓలిన్ సహజంగా ట్రాన్స్-ఫ్యాట్ రహితంగా, అధిక ఉష్ణోగ్రతల వద్ద స్థిరంగా ఎలా ఉంటుందో, విటమిన్ ఈ టోకోట్రియానాల్స్‌ను కలిగి ఉంటుందని ఎర్ర పామ్ ఆయిల్‌లో ప్రొవిటమిన్ "ఏ యొక్క మూలం అయిన బీటా-కెరోటిన్ ఉంటుందని ఆమె వివరిస్తుంది. పామ్ ఆయిల్ యొక్క సమతుల్య కొవ్వు ఆమ్ల మిశ్రమాన్ని (సుమారు 50% సంతృప్త, 40% మోనోశాచురేటెడ్ 10% పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వులు) ఆమె హైలైట్ చేస్తుంది. ఏదైనా ఒక నూనెను తొలగించడం కాదు, స్మార్ట్ వంట అలవాట్లు ఆరోగ్యకరమైన భోజనానికి కీలకమని నొక్కి చెబుతుంది. తదుపరి ఎపిసోడ్‌లో, "నో పామ్ ఆయిల్" లేబుల్‌ల పెరుగుతున్న రూపాన్ని ఆమె వివరిస్తుంది మరియు ఈ ట్యాగ్‌లు ఎక్కువగా మార్కెటింగ్-ఆధారితంగా ఎలా ఉన్నాయో, నిజమైన పోషక విలువను ప్రతిబింబించకుండా ఆరోగ్యంగా ఉండటం అనే భావనను సృష్టించడానికి రూపొందించబడినట్లు వివరిస్తుంది. ఆమె శ్రోతలకు ముందు లేబుల్‌లను దాటి చూడాలని, పదార్థాల జాబితాను తనిఖీ చేయాలని పామ్ ఆయిల్ తొలగించినప్పుడు ప్రత్యామ్నాయంగా ఏ నూనెలను ఉపయోగించాలో అర్థం చేసుకోవాలని సలహా ఇస్తుంది. పామ్ ఆయిల్‌ను సమతుల్య ఆహారంలో భాగంగా ఉపయోగించినప్పుడు, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అయిన టోకోట్రియానాల్స్ కెరోటినాయిడ్స్ (ఎర్ర పామ్ ఆయిల్‌లో) వంటి ప్రయోజనకరమైన సమ్మేళనాలు ఉన్నాయని ఈ సిరీస్ హైలైట్ చేస్తుంది. పామాయిల్ అధిక ఉష్ణోగ్రతల వద్ద స్థిరంగా ఉంటుందని, ఆక్సీకరణకు నిరోధకతను కలిగి ఉంటుందని, రుచిలో తటస్థంగా ఉంటుందని, ఎక్కువ కాలం నిల్వ ఉంటుందని, ఇతర కూరగాయల నూనెల తో పోలిస్తే హానికరమైన సమ్మేళనాలు ఏర్పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని సహజంగా ట్రాన్స్-ఫ్యాట్ రహితంగా ఉంటుందని , పాక్షిక హైడ్రోజనేషన్ ప్రక్రియ ద్వారా వెళ్ళవలసిన అవసరం లేదని ఆహార శాస్త్రం చూపిస్తుంది. ఇది ఆహారంలోకి తక్కువ నూనెను గ్రహిస్తుంది, ఇది స్ఫుటమైన సమానంగా వేయించిన వంటకాలకు దారితీస్తుంది.

# ఐఎండిబీ 2025 జాబితా అహాన్-అనీత్ అగ్రస్థానం, మోహిత్ సూరికి టాప్ డైరెక్టర్ ఘనత

ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ప్రపంచవ్యాప్తంగా సినిమాలు, టీవీ షోలు, సెలబ్రిటీల సమాచారం కోసం అత్యంత విశ్వసనీయ వేదికగా గుర్తింపు పొందిన ఐఎండిబీ, 2025 సంవత్సరానికి గాను అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ తారలు, దర్శకుల జాబితాను బుధవారం ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకు 25 కోట్లకు పైగా మంది ఐఎండిబీని సందర్శించే అభిమానుల పేజీ వీక్షణల ఆధారంగా ఈ జాబితాను రూపొందించినట్లు సంస్థ వెల్లడించింది. ఈ ఏడాది రొమాంటిక్ డ్రామా చిత్రం 'సయ్యారా'తో ప్రేక్షకుల మనసు దోచుకున్న వర్ధమాన తారలు అహాన్ పాండే, అనీత్ పడ్డా వరుసగా తొలి రెండు స్థానాల్లో నిలిచారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించిన మోహిత్ సూరి 2025లో అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ దర్శకుడిగా గుర్తింపు పొందడం విశేషం. గత ఆగస్టులోనే ఐఎండిబీ 'బ్రేక్ అవుట్ స్టార్' స్టార్‌మీటర్ అవార్డును అహాన్, అనీత్ అందుకోవడం వీరి కెరీర్‌కు కీలక మలుపుగా నిలిచింది. ఈ సందర్భంగా ఐఎండిబీ ఇండియా హెడ్ యామిని పటోడియా మాట్లాడుతూ, ఈ ఏడాది తొలిసారిగా 'అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ దర్శకుల' జాబితాను ప్రవేశపెట్టామని తెలిపారు. భారతీయ సినీ పరిశ్రమలో కొత్త శకం ఆవిర్భవిస్తున్న నేపథ్యంలో కథా ప్రపంచాన్ని నిర్మించే దర్శకుల పాత్ర మరింత కీలకమవుతోందని పేర్కొన్నారు. నటీనటులతో పాటు దర్శకులు కూడా స్థిరంగా అభిమానుల ఆదరణ పొందడం ఈ మార్పుకు నిదర్శనమని ఆమె వివరించారు. నంబర్ వన్ స్థానంలో నిలిచిన అహాన్ పాండే అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తన తొలి చిత్రంతోనే ఈ స్థాయికి చేరుకోవడం కలలా ఉందన్నారు. సినీరంగంలో తనపై నమ్మకం ఉంచిన దర్శకుడు మోహిత్ సూరి, నిర్మాత ఆదిత్య చోప్రా, షానూ శర్మ, అక్షయ్ విధిలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రేక్షకుల ఆదరణే తన ముందున్న ప్రయాణానికి మరింత ప్రేరణనిస్తోందని పేర్కొన్నారు. అనీత్ పడ్డా కూడా స్పందిస్తూ, ఐఎండిబీ జాబితాలో చోటు దక్కడం ఇప్పటికీ నమ్మశక్యంగా లేదని అన్నారు. 'సయ్యారా' చిత్రం తన జీవితాన్ని పూర్తిగా మార్చేసిందని, దేశాలు, భాషలకు అతీతంగా ప్రేక్షకులు తన నటనను ఆదరించడం అపూర్వమైన అను భూతి నిస్తోందని వెల్లడిం చారు. దర్శకుడు మోహిత్ సూరి చూపిన నమ్మకం తనలో ధైర్యాన్ని పెంచిందన్నారు. ఐఎండిబీ 2025 అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ తారలు అహాన్ పాండే, అనీత్ పడ్డా, ఆమిర్ ఖాన్, ఇషాన్ ఖట్టర్, లక్ష్య, రష్మిక మందన్న, కల్యాణి ప్రియదర్శన్, త్రిప్తి డిమ్రి, రుక్మిణి వసంత్, రిషబ్ శెట్టి 2025లో అత్యంత ప్రజాదరణ పొందిన భారతీయ దర్శకులుమోహిత్ సూరి, ఆర్యన్ ఖాన్, లోకేశ్ కనగరాజ్, అనురాగ్ కశ్యప్, పృథ్వీరాజ్ సుకుమారన్, ఆర్.ఎస్. ప్రసన్న, అనురాగ్ బసు, డోమినిక్ అరుణ్, లక్ష్మణ్ ఉటేకర్, నీరజ్ ఘేవాన్.ప్రత్యేకంగా, గత ఏడాది జాబితాలో ఉండి ఈసారి కూడా స్థానం నిలుపుకున్నవారిలో ఇషాన్ ఖట్టర్, త్రిప్తి డిమ్రి ఉన్నారు. రష్మిక మందన్న వివిధ భాషల చిత్రాలతో ప్రేక్షకులను అలరించగా, ఆర్యన్ ఖాన్ సిరీస్ దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. అకాడమీ అవార్డులకు భారతదేశం తరఫున ఎంపికైన 'హోమ్‌బౌండ్' చిత్రంతో నీరజ్ ఘేవాన్ కూడా జాబితాలో చోటు దక్కించుకున్నారు. 2025 సంవత్సరంలో భారతీయ సినీ రంగాన్ని ప్రభావితం చేసిన తారలు, దర్శకులకు అభిమానులు ఇచ్చిన ఈ గౌరవం పరిశ్రమలో మారుతున్న అభిరుచులకు ప్రతిబింబంగా నిలుస్తోంది.




# శారీరక శ్రమకు గ్లోబల్ దిశానిర్దేశం - ఐడిఎఫ్ వర్కింగ్ గ్రూప్ చైర్‌గా డాక్టర్ ఆర్.ఎం. అంజనా

ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడిఎఫ్) శారీరక శ్రమపై పనిచేసే వర్కింగ్ గ్రూప్ చైర్‌గా డాక్టర్ మోహన్ డయాబెటిస్ స్పెషాలిటీస్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్, మద్రాస్ డయాబెటిస్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎండీఆర్ఎఫ్) అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.ఎం. అంజనాను నియమించింది. ఈ నియామకంతో ప్రపంచ వ్యాప్తంగా అన్ని వయసుల వారిలో శారీరక శ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రారంభించిన ఐడిఎఫ్ 'యాక్టివ్' ఇనిషియేటివ్‌కు ఆమె నాయకత్వం వహించనున్నారు. ఈ సందర్భంగా ఐడిఎఫ్ విడుదల చేసిన ప్రకటనలో, డాక్టర్ అంజనా నేతృత్వంలో అన్ని ఐడిఎఫ్ ప్రాంతాల ప్రతినిధులతో కూడిన అంతర్జాతీయ కన్సార్టియం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. గ్లోబల్ స్థాయిలో సహకారం, ప్రాంతీయ సమతుల్యత, లింగ వైవిధ్యాన్ని నిర్ధారిస్తూ శారీరక శ్రమకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలను అమలులోకి తీసుకురావడం ఈ బృందం లక్ష్యంగా పనిచేయనుంది. ఫిజికల్ యాక్టివిటీ లోపించడం ప్రస్తుతం మధుమేహం, గుండె జబ్బులు, డిప్రెషన్ వంటి నాన్-కమ్యూనికబుల్ వ్యాధులకు ప్రధాన ప్రమాదకారకంగా మారిందని ఐడిఎఫ్ స్పష్టం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా 81 శాతం కౌమారదశ బాలబాలికలు, 27.5 శాతం పెద్దలు %ఔనూ% సూచించిన శారీరక శ్రమ మార్గదర్శకాలను పాటించడం లేదని పేర్కొంది. ఈ పరిస్థితుల్లో 'యాక్టివ్' ఇనిషియేటివ్ ద్వారా సమాజ కేంద్రిత కార్యక్రమాలు, వాస్తవ పరిస్థితులకు అనుగుణమైన చర్యలతో ప్రజలను చురుకుగా మార్చడమే లక్ష్యమని వివరించింది. ఐడిఎఫ్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పీటర్ స్వార్జ్ మాట్లాడుతూ, శారీరక శ్రమ పెంపు డయాబెటిస్ నివారణకు, ప్రపంచ ఆరోగ్యాభివృద్ధికి అత్యంత ప్రభావవంతమైన మార్గమని అన్నారు. ఇనాక్టివిటీని ఎదుర్కొనేందుకు ఐడిఎఫ్ ఫిజికల్ యాక్టివిటీ వర్కింగ్ గ్రూప్, 'యాక్టివ్' ఇనిషియేటివ్ కీలక ముందడుగు అని పేర్కొన్నారు. డాక్టర్ అంజనా నాయకత్వంలో శాస్త్రీయ ఆధారాలు సమాజంలో అమలయ్యే చర్యలుగా మారుతాయనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎం. అంజనా మాట్లాడుతూ, ఐడిఎఫ్ వర్కింగ్ గ్రూప్‌కు చైర్‌గా బాధ్యతలు చేపట్టడం తనకు గౌరవంగా ఉందన్నారు. శారీరక శ్రమ లేకపోవడం ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన సంక్షోభంగా మారిందని, దీనికి చర్చలు కాదని అమలయ్యే వ్యూహాలు అవసరమని తెలిపారు. పిల్లలు, పెద్దలు, వృద్ధులంతా చురుకైన జీవనశైలిని అలవర్చుకునేలా స్థిరమైన కార్యక్రమాలు రూపొందించి ముందుకు తీసుకెళ్లడమే ఈ ఉద్యమ లక్ష్యమని చెప్పారు. భారతదేశానికి ఇది గర్వించదగిన క్షణమని డాక్టర్ వి. మోహన్ పేర్కొన్నారు. శారీరక శ్రమ పరిశోధనలో డాక్టర్ అంజనా చేసిన విశేష కృషి, సమాజ ఆరోగ్యాభివృద్ధికి ఆమె అందిస్తున్న నాయకత్వమే ఈ గ్లోబల్ బాధ్యతకు ఆమెను సరైన వ్యక్తిగా నిలబెడుతున్నాయని అన్నారు. 'యాక్టివ్' ఇనిషియేటివ్ ఖండాలవ్యాప్తంగా ప్రభావం చూపే మైలురాయి కార్యక్రమంగా నిలవనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యా సంస్థలు, సమాజ కేంద్రాలు, కార్యాలయాల పరిధిలో ఫిట్నెస్ కార్యక్రమాలు, వినూత్న వ్యాయామ సవాళ్లు, ఫిట్నెస్ స్కోరింగ్ సాధనాల అభివృద్ధి, ఫిట్నెస్ రాయబారుల ఎంపిక వంటి అంశాలను అమలు చేయనున్నారు. శాస్త్రీయ ఆధారాలు, ప్రజా విధానాలు, సమాజ ఆధారిత చర్యలను ఒకే వేదికపైకి తీసుకురావడమే 'యాక్టివ్' ఇనిషియేటివ్ ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు.

# మౌలానాల ధర్నా!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా సూఫీ ఉలామా కౌన్సిల్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ ( ఇందిరాపార్క్) లో ధర్నా నిర్వహించారు. హినాయత్ ఆలీబక్రీ/మీర్ ఇన్నాయత్ ఆలీ బక్రీ / సూఫీ ఖైరదీన్( అధ్యక్షుడు)/అన్వరుదీన్/మౌలానా ఫరహాత్ ఉల్లా షరీఫ్(ఉపాధక్షుడు)-ఈ ధర్నాలో పాల్గొన్నారు. మజీద్ లలో ప్రార్థనలు మౌలానా(2)లకు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రతి నెల ? 5000 వేతనసం ఇచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ? 10000/ ?1200- ఇస్తామని హామీ ఇచ్చిందని వారు అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వచ్చి రెండేళ్లు అవుతుందని హామీ ఇచ్చిన వేతనం నెల నెలా ఇవ్వడం లేదని 3 లేదా 4 నెలలకు ఒకేసారి ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డ్ / మైనార్టీ శాఖ మంత్రి చొరవ తీసుకుని వేతనాలు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లోని శాంతి యువజన సంఘం బస్థిలోని స్థానికుల విజ్ఞప్తి మేరకు ఖాలి స్థలంలో లిబస్తీ దవాఖాన భవనం ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ . ఈ సందర్భంగా బస్తీ వాసులు కార్పొరేటర్ బస్తీ దవాఖాన భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ, సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి, బస్తీ నాయకులు,స్థానికుల కోరిక మేరకు బస్తీ దవాఖాన భవనం ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కృషి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ ,డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్,బిజెపి నేతలు ఆనంద్ రావు,సాయి కుమార్,నీరజ్,తరుణ్,జ్ఞానేశ్వర్, బస్తీ నాయకులు ఈద సాయి, ఎస్.రాజు,పెంటయ్య,గణేష్, వేణు,శివ కుమార్,హరినాథ్,నూరుద్దీన్, షాబుద్దిన్,మురళీ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# నివాళి!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి గారి 16వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ కుల సంఘాల జేసి చైర్మన్ కుందారం గణేష్ ఆచారి వేములవాడ మదన్మోహన్ కాసం వెంకటేశ్వర్లు ఇన్ సాల్వాచారి అనంతోజు బ్రహ్మాచారి తాటికొండ శ్రీనివాస్ చారి జాతీయ యువత బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ బీసీ సంఘం నాయకులు తెలంగాణ విట్టల్ ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు కలిసి ఐఏఎస్ ఆఫీసర్ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ చిరంజీవి దుర్గయ్య బైరి శంకర్ గారు గంగిరెడ్డుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ గారు జాజుల భాస్కర్ తదితరులు కలిసి శ్రీకాంత్ చారి విగ్రహానికి పూలమాల వేసిన అర్పించడం అయినది కుందారం గణేష్ ఆచారి మాట్లాడుతూ త్యాగాలు మాయి భోగాలు మియా ఎన్నిసార్లు శ్రీకాంత్ సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండిమీద ఏర్పాటు చేయమని గత పాలకులు ఎన్నిసార్లు విన్నవించిన విగ్రహాన్ని ఇప్పటివరకు పెట్టలేదు శ్రీకాంత్ చారి పేరు ఒక రెండు ఎకరాల స్థలంలో స్మారక శృతి వనం ఏర్పాటు చేసి తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి పేరా ఒక జిల్లా పేరు గానీ ఒక ప్రాజెక్టు పేరుగాని నామకరణం చేయాలని కుందారం అన్నారు.

# వికలాంగులను ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారు

### ఎమ్మెల్యే నవీన్ యాదవ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: వికలాంగులను ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టిస్తారని, ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ రంగాల్లో కూడా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మా ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్(మిష్), రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ సంయుక్తంగా కేబీఆర్ పార్కు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు అవగాహన నడకను నిర్వహించారు. ఈ అవగాహన వాక్‌ను ప్రారంభించిన నవీన్ యాదవ్ మాట్లాడుతూ సాధారణ వ్యక్తులతో పాటు సమాన అవకాశాలను వికలాంగులకు సైతం కల్పించాలని ఆయన కోరారు. ఒలింపిక్ స్థాయిలో వికలాంగులు పతకాలు సాధిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో రక్షణాత్మక ఉద్యోగ భర్తీలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మిష్ వ్యవస్థాపకురాలు సునీత జి. కుమార్ మాట్లాడుతూ వికలాంగులను సమాజంలో తక్కువ చేసి చూడవద్దని, వారికి కూడా సమాన హక్కులు ఉంటాయని అన్నారు. వారికి కూడా స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలు స్కిల్ డెవపల్‌మెంట్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల వారిలో కొత్త ఉత్సాహం నెలకొని మరింత ఉత్సాహంగా పని చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో మిష్ విద్యార్థులు, వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు ,ఆడియాలజీ విద్యార్థులు, మిష్ అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

### ఎమ్మెల్యే వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, సంక్షేమ సంఘ సభ్యులు ఒక్క తాటిపై ఉంటేనే కాలనీ మరింత అభివృద్ధి చెందుతుందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ అన్నారు. బుధవారం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర నగర్ అభివృద్ధిలో నూతన సంక్షేమ సంఘం సభ్యులు భాగస్వామ్యులై ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు మధ్య వారధిగా ఉండి కాలనీ అభివృద్ధికై కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు నాగదీప్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మనోహర్ ముదిరాజ్, కోశాధికారి జ్ఞానేశ్వర్ గౌడ్, సలహాదారులు చంద్ర గౌడ్, సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జీ.రాజేశ్వర్ సింగ్, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

### మేడ్చల్ జిల్లా బిజెపి మహిళా కన్వీనర్ సుహాసిని శక్తి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : హిందువుల మనోభావాలను దెబ్బతీసిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని లేదంటే బిజెపి తరఫున ఆందోళన చేపడతామని మేడ్చల్ జిల్లా బిజెపి మహిళా కన్వీనర్ సుహాసిని శక్తి పేర్కొన్నారు. బుధవారం సుహాసిని మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అన్ని మతాలను గౌరవించాలని, అలా కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ మతాలను, హిందూ దేవుళ్లను గేలి చేస్తూ మాట్లాడటం సమంజసం కాదని దుయ్యబట్టారు. హిందూ దేవుళ్ళపై మూడు కోట్లు, నాలుగు కోట్లు అంటూ, పెళ్లి కాని వారు ఒకరు, పెళ్లయిన వారు ఒకరు, మాంసం తినేవారు ఒకరు, పప్పు అన్నం తినేవారు మరొకరు అంటూ ఎగతాళిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి హిందూ బంధువులందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హిందూ మతాల జోలికి వెళ్లిన చాలామంది ముఖ్యమంత్రులు కంగు తిన్న చరిత్ర రేవంత్ రెడ్డి మననం చేసుకోవాలన్నారు. హిందూమత సాంప్రదాయం నేడు ఎంతోమందికి అన్నదానం పేరిట కడుపు నింపుతుందని ముఖ్యమంత్రి గ్రహించాలన్నారు. ఎల్లమ్మ పోచమ్మ మైసమ్మ అంటూ కల్లు పోయాలంటూ గౌడ కులస్తులను సైతం విమర్శించటం విడ్డూరంగా ఉందన్నారు. చరిత్రకు సాక్ష్యంగా హిందూ దేవుళ్ళ ఆనవాళ్లు దేశ విదేశాలలో సైతం ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి నాస్తికుడులా వితండవాదం చేస్తున్న తరుణంలో వేదికపై ఉండి నవ్విన వారిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని, వీడియోను సుమోటోగా తీసుకుని కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సుహాసిని శక్తి డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్.....

### రూ.2.50 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎనక్లేవ్ కాలనీకి చెందిన భాగ్యమ్మ దమని, అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం మంజూరు అయ్యాయి,ఈ మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్,ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి బుధవారం ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద, ఆపదలో ఉన్న కుటుంబాలకు గొప్ప వరం అన్నారు.ప్రజాక్షేమం ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి గా వ్యవహరిస్తూ, చికిత్సకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు భరోసా ఇచ్చేలా సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయాలు అందిస్తున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స ఖర్చులు భరించలేని నిరుపేదలకు ఆపన్నహస్తం లా నిలుస్తుందని, ఇప్పటివరకు వేలాది కుటుంబాలకు ఆరోగ్య పరిరక్షణలో మద్దతు అందించిందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, చంద్రమోహన్ సాగర్, ఆనంద్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోపాలిస్ 'గోల్డెన్' రన్.. ?3700 కోట్ల మైలురాయి దాటిన హెచ్ఎండీఏ!

- కోకాపేటలో కొనసాగుతున్న కాసుల వర్షం.. గత ఏడాదితో పోలిస్తే 87% పెరిగిన భూముల విలువ
- హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ వెల్లడి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ మరోసారి తన సత్తా చాటింది. కోకాపేట నియోపొలిస్ కేంద్రంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (%ఎవీణూ%) నిర్వహిస్తున్న ఈ-ఆక్షన్‌లు సరికొత్త రికార్డులను లిఖిస్తున్నాయి. బుధవారం (డిసెంబర్ 3) నిర్వహించిన మూడో విడత వేలంతో కలిపి, నియోపొలిస్ ప్రాజెక్ట్ ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం ?3,708 కోట్ల మైలురాయిని దాటడం విశేషం. మూడో విడతలోనూ తగ్గని జోరుబుధవారం జరిగిన ఈ-ఆక్షన్‌లో రియల్ ఎస్టేట్ దిగ్గజ సంస్థలు పోటాపోటీగా పాల్గొన్నాయి. ఈ దశలో ప్రధానంగా రెండు ప్లాట్లు **అత్యధిక ధరలు పలికాయి:** లి ప్లాట్ నెం. 19: ప్రముఖ సంస్థలు 'యూలా కన్స్ట్రక్షన్స్ ఎల్ఎల్‌పి' మరియు 'గ్లోబస్ ఇన్ఫ్రాకాన్ ఎల్ఎల్‌పి' సంయుక్తంగా ఎకరాకు ?131 కోట్లు వెచ్చించి ఈ ప్లాట్‌ను కైవసం చేసుకున్నాయి.లి ప్లాట్ నెం. 20: దక్షిణాది రియల్టీ దిగ్గజం 'బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్' ఎకరాకు ?118 కోట్లు వెచ్చించి ఈ ప్లాట్‌ను దక్కించుకుంది.గత రెండు రౌండ్లలో నమోదైన అత్యంత భారీ ధరలతో పోలిస్తే తాజా విడతలో వ్యక్తిగత బిడ్లు కొంచెం తగ్గినట్లు కనిపించినా, మార్కెట్ స్థిరత్వం మాత్రం చెక్కుచెదరలేదు. అంచనాలకు మించి.. 87% వృద్ధినియోపొలిస్ భూముల విలువలో కనిపిస్తున్న వృద్ధి రేటు మార్కెట్ వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది. మూడు దఫాల ఆక్షన్లను సమగ్రంగా విశ్లేషిస్తే, సగటు భూమి ధర ఎకరాకు ?137.36 కోట్లకు చేరింది. 2023లో జరిగిన నియోపొలిస్ ఆక్షన్లతో పోల్చి చూస్తే ఇది ఏకంగా 87% వృద్ధిని సూచిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి ఉన్నప్పటికీ, హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌పై మదుపరులకు ఉన్న అచంచలమైన నమ్మకానికి ఇది నిలువెత్తు నిదర్శనమని విశ్లేషకులు భావిస్తున్నారు. **తదుపరి లక్ష్యం: 'గోల్డెన్ మైల్'..** నియోపొలిస్ విజయప రంపరతో ఉత్సాహంగా ఉన్న హెచ్ఎండీఏ, డిసెంబర్ 5న (గురువారం) ప్రతిష్టాత్మకమైన 'గోల్డెన్ మైల్' ఆక్షన్‌కు సిద్ధమైంది. నియోపొలిస్‌లో నెలకొన్న సానుకూల పవనాలు, గోల్డెన్ మైల్ ఆక్షన్‌లోనూ ప్రతిఫలించే అవకాశం ఉందని, ఇక్కడ కూడా రికార్డు స్థాయి ధరలు నమోదయ్యే ఛాన్స్ ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. మొత్తానికి, ఆకాశహర్మ్యాలకు చిరునామాగా మారుతున్న కోకాపేట, ప్రభుత్వ ఖజానాకు కాసుల వర్షం కురిపిస్తూ హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.





# మాలధారణతో సర్వ సమానత్వం : శంభీపూర్ క్రిష్ణ





దుండిగల్ మేజర్ న్యూస్ : అయ్యప్ప స్వామి మాలధారణతో ప్రతి ఒక్కరినీ 'స్వామి' అని సంభోధిస్తూ, కులం, మత, వయస్సు తేడాలన్నీ తొలగిపోయేలా సర్వ సమానత్వంతో మనసులో ఆధ్యాత్మిక చింతన పెరిగి ప్రశాంతంగా, పవిత్రంగా మారుతుందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని రామాలయం ఆలయంలో శ్రీ బర్మా వెంకటేష్, అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతల దేవేందర్, తాజా మాజీ కౌన్సిలర్ దప్పు కిరణ్, దుండిగల్ మునిసిపల్ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, నాయకులు యాదగిరి, మంత్రి రఘునాథ్, రాకేష్, బర్మా రాజు, నాగరాజు, మహేష్ యాదవ్, పవన్ యాదవ్, సుదర్శన్, శేఖర్ యాదవ్, చరణ్, స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘాలన్ని ఏకతాటిపైకి వచ్చి అన్ని రంగాలలో రాణించాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ఆర్యవైశ్య సంఘాలన్ని ఏకతాటిపైకి వచ్చి అన్ని రంగాలలో రాణించాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 132 జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చింతల్ కుత్బుల్లా పూర్ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పన్నండేళ్ల కాలంలో కులసంఘాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆర్యవైశ్య సంఘ భవనాలను నిర్మించి అభివృద్ధి పరిచామన్నారు. అలాగే చింతల్ ఆర్యవైశ్య సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జూలూరి విజయకుమార్ గుప్తా, సలహాదారులు ఇడుకుల్ల కృష్ణమూర్తి గుప్తా, నేటి జగన్నాథం గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజు గుప్తా , కోశాధికారి ఇల్లందుల కృష్ణ కుమార్ గుప్తా, అదనపు కోశాధికారి వడుగురి రాజు గుప్తా, ఉపాధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ గుప్తా, జూలూరి వీరేందర్ గుప్తా, గోపాలపు శ్రీనివాస్ గుప్తా, బెజగం రాజు గుప్తా, వొజ్జల సురేష్ బాబు గుప్తా, నారాయణ ప్రసాద్ గుప్తా, అదనపు కార్యదర్శి సత్య ప్రసాద్ గుప్తా, కార్యవర్గ సభ్యులు భద్రయ్య గుప్తా, సంఘ సభ్యులు, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత ప్రపంచాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఏరోవాకేర్ సేవలు




అమీర్ పేట,మేజర్ న్యూస్: క్షయవ్యాధి కారణంగా ప్రాణాలను కోల్పోకుండా,క్షయ రహిత ప్రపంచాన్ని సృష్టించాలనే సామాజిక దృక్పథంతో ఏరోవాకేర్ అనే వైద్య సంస్థ (స్వచ్ఛంద సేవా సంస్థ) నేడు తెలంగాణలోని ఇండియన్ రెడ్‌క్రాస్‌లో అధికారికంగా ప్రారంభించబడిందని ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మింగ్ టుమారో ఫౌండేషన్ (టిటిఎఫ్) భాగస్వామ్యంతో,క్షయవ్యాధిని సమూలంగా నివారించడానికి, తొలగించడానికి.. కమ్యూనిటీలు, వైద్యులు,ఆవిష్కర్తలను ఐక్యం చేసి మార్పు తీసుకు రావడానికి ఏరోవాకేర్ అడుగులు వేస్తుంద న్నారు.ఏరోవాకేర్,ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీతో కలిసి తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిటీ హెల్త్ సేవలను బలోపేతం చేస్తోంది,సకాలంలో సంరక్షణ, దుర్బల పరిస్థితుల్లో ఉన్న సమూహాలకు చేరువ కావడంపై ప్రత్యేక దృష్టి సారించింది.క్రిటికల్ కేర్ రవాణాకు ప్రాధాన్యతను మెరుగుపరచ డానికి,ఆరోగ్య శిబిరాలు,రక్తదాన సంబంధిత కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి,విపత్తులు,వైద్య అత్యవసర పరిస్థితులలో త్వరగా స్పందించగల స్వచ్ఛంద సేవకుల సామర్థ్యాన్ని పెంపొందిం చడానికి వారు కలిసి పని చేస్తారు.ఈ సందర్భంగా ఏరోవాకేర్ సహ వ్యవస్థాపకురాలు శ్రీక్షిత సోలిపు రం మాట్లాడుతూ..,ట్రాన్స్‌ఫార్మింగ్ టుమారో ఫౌండేషన్‌తో మా భాగస్వామ్యం ఉమ్మడి విలువ లను, ఆరోగ్యం, ఆశాయాన్ని సాధించడంలో ఎవరూ వెనుకబడి ఉండకూడదనే నిబద్ధతను ఒకచోట చేర్చిందని ఏరోవాకేర్ సహ వ్యవస్థాప కురాలు మాయా చిటోర్ తెలిపారు.ఈ భాగస్వా మ్యం ద్వారా ఏరోవాకేర్,టిటిఎఫ్ అవసరమైన వారికి గ్రామీణ ప్రాంతాల్లో ముందస్తు గుర్తింపు,రోగ నిర్ధారణ కార్యక్రమాలను విస్తరించడంతో పాటు నివారణ,సంరక్షణను అందించడానికి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు అవగాహన కల్పిస్తుంది.చికిత్సకు కట్టుబడి ఉండటం మరియు రోగి ఫలితాలను మెరుగుపరచడానికి సాంకేతికతను ఉపయోగిం చడం,క్షయవ్యాధికి వ్యతిరేకంగా పోరాటంలో ప్రపంచ అవగాహన పెంచడం వంటి అనేక కార్యక్ర మాలను అమలు చేస్తాయి.అవగాహన మాత్రమే కాకుండా ఉత్తమ పద్ధతులు,ఫలితాల ఆధారిత సంరక్షణను పెంచడంలో దృష్టి కేంద్రీకరించింది.ఏరోవాకేర్ అనేది ప్రధాన ఆరోగ్య సంరక్షణ చొరవ...ఇది కరుణ,సైన్స్ సమ్మిళితంగా టిబిని సమూలంగా అంతం చేయడం సాధ్యమవుతుందనే అచంచల నమ్మకంపై నిర్మించిన ఉద్యమం అని తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమమే పరమావధి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : అభివృద్ధి, సంక్షేమమే పరమావధిగా నిరంతరం కృషి చేస్తున్నానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధ వారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యక ర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమా నులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే పరమావధిగా పనిచేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హిందూ దేవతలపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత, అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ బుధవారం హయత్ నగర్ బిజెపి యువమోర్చా అధ్యక్షుడు అఖిల్ ఆధ్వర్యంలో హయత్ నగర్ సాయిబాబా గుడి వద్ద సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అర్బన్ ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్ మాట్లాడుతూ హిందూ దేవతలకు సీఎం రేవంత్ రెడ్డి మాటలను ఖండిస్తున్నామని అన్నారు. దేవతలను అవమానించే వారు ఎవరైనా ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదిరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మహేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవిందా చారి, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడి బాధితుడికి పరామర్శ



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని శివగంగ కాలనీ, వీరన్న గుట్ట ప్రాంతంలో కుక్కల దానికి గురై తీవ్ర గాయపడిన ప్రేమ్చందర్ అనే బాలుడు నీలోఫర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. బుధవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి బాలుడిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మరువైన చికిత్స అందించాలని సూచించారు. బాలుడు చికిత్సకు, ఇతర అవసరాలకు వ్యక్తిగతంగా సహాయం అందిస్తామని తల్లిదండ్రులకు భరోసా కల్పించారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ ఆగమయ్య నగర్ కాలనీలో సుమారు రూ.55 లక్షలతో చేపట్టిన స్మార్ట్ వాటర్ లైన్ నిర్మాణ పనులు, రూ.5 లక్షలతో సీసీ రోడ్డు పనులను బుధవారం జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరే టర్ కొప్పుల నరసింహారెడ్డి, స్థానిక నాయకురాలు ఈశ్వరమ్మ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ముంపు సమస్యకు ఈ పనులతో చెక్ పెట్టినట్లు అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు యాదయ్య, వసుధ, సుజాత, అరుణ, శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి ఆశయాలను కొనసాగిద్దాం -రవీందర్ యాదవ్

## శ్రీకాంతాచారి వర్ధంతి సందర్బంగా శేరిలింగంపల్లిలోని కార్యాలయంలో రవీందర్ యాదవ్ నివాళులు



చందానగర్,మేజర్ న్యూస్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల ఆశయాలను కొనసాగించాలని, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని శేరిలింగంపల్లి యువ నేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన కీలక ఘట్టాల్లో కాసోజు శ్రీకాంతాచారి ఆత్మార్పణం ఒకటి అని కొనియాడారు. తెలంగాణ అమరవీరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లిలో ఆయన కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేయడానికి.. తన శరీరాన్ని ఒక సమిధలా చేసి ఆత్మార్పణం చేసిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో చిరకాలం నిలిచిపోతుందని ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తన ఊపిరిని తీసుకున్న గొప్ప వ్యక్తి శ్రీకాంతా చారి అని చెప్పారు. తెలంగాణలో నాడు సీఎంగా కెసిఆర్ అమరవీరుల త్యాగాన్ని గుర్తించి సెక్రటేరియట్ ఎదురుగా అమరుల స్మృతి కేంద్రాన్ని నిర్మించారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం నిరంతరం కష్టపడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమే అని రవీందర్ యాదవ్ తెలిపారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గంగారాం సంగారెడ్డి ముద్దంగుల మల్లేష్, యువజన నాయకులు గణేష్ రెడ్డి, నరాల మహేష్ రెడ్డి,వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వరరావు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరికి చెందిన సురభి వారధి ఫౌండేషన్ నేతృ త్వంలో ఆ సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబిఆర్ కామేశ్వర రావు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అమెరికాకు చెందిన యర్రా భాను ముర ళీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుం బ సభ్యులు యర్రా పార్థసారథి ఆధ్వర్యం లో విద్యానగర్ నాగమయ్యకుంట ప్రాంతంలోని స్లమ్ ఏరియాలో ఉన్న నిరు పేదలకు రూ 6000 ఖరీదు చేసే 20 షోలాపూర్ దుప్పట్లు పంపిణి చేశామని చెప్పారు. అనూష శ్రీనివా స్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మియాపూర్ డివిజన్ సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ని బుధవారం ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన నాలాల విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని , పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాలని జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు, అలాగే రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలనీ ,మట్టి రోడ్లు ఉన్న ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణం,చెరువుల సుందరీకరణ,పార్కుల అభివృద్ధి, కాలనీలలో విధి దీపాల సమర్థవంతమైన ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు అందించడంలో ఎక్కడా రాజీ పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. దీనిపై జిహెచ్ఎంసి కమిషనర్




సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తెలిపారు.

# సత్కారం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సంధ్యా సరాగాల పల్లవి! :ఆర్గనైజర్ భాగ్య లక్ష్మి ఆధ్వర్యంలో సినిమా పాటల విభావరి ఘనంగా జరిగింది. అంజనీ కుమారి ( సూపరింటెండెంట్ సిటీ సివిల్ కోర్టు)ను ఘనంగా సత్కరించారు.

## కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్‌లో అక్రమ వైన్‌షాప్ నిర్మాణంపై నివాసితుల ఆగ్రహం



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ రాజరాజేశ్వరి నగర్‌లో జరుగుతున్న అక్రమ వైన్‌షాప్ నిర్మాణంపై కాలనీవాసులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో బగ్గా వైన్స్ సంస్థ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణ పనులు చేపట్టడం, జోనింగ్ నిబంధనలు ఉల్లంఘించడం పట్ల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర అభ్యంతరాలు తెలియజేశారు. ఈ క్రమంలో వారు జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డేకు వినతిపత్రం అందజేశారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు తరచూ సంచరించే ఈ నివాస ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటు చేయడం తప్పు అని వారు పేర్కొన్నారు. నిర్మాణం జరుగుతున్న ప్రదేశం సమీపంలో పాఠశాలలు, ఇళ్ల సముదాయాలు ఉండటంతో ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని నివాసితులు తెలిపారు. అలాగే భవన నిర్మాణ ప్రమాణాలు, భద్రతా నిబంధనలు, జోనింగ్ నియమాలు ఏవీ పాటించకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బగ్గ వైన్స్‌కు ఈ ప్రాంతంలో వైన్‌షాప్ ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతులు ఉన్నాయా లేదో అధికారులు వెంటనే పరిశీలించాలని వారు కోరారు. అక్రమ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, ఇప్పటివరకు చేసిన నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. అక్రమాలను అడ్డుకోవాల్సిన శాఖలే స్పందించకపోవడం వల్ల కాలనీవాసుల్లో అసంతృప్తి తీవ్రంగా పెరుగుతున్నట్లు వారు తెలిపారు.



## మంగళ్‌హాట్ డివిజన్‌లో సి.సి.రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ బుధవారం మంగళ్‌హాట్ డివిజన్‌లోని రహీంపురాలో సి.సి.రోడ్డు నిర్మాణ పనులు,డబుల్ బెడ్ రూమ్‌లో సి.సి. రోడ్డు పనులు,దిలావర్‌గంజ్‌లోని కార్పొరేటర్ ఆఫీస్‌వద్ద సిసి రోడ్డు,మహేష్ సింగ్ గృహం సమీపంవద్ద సి.సి. రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు బస్తీల్లో పర్యటించి, నిర్మాణ పనులకు ప్రత్యేకంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎ. శశికళతోపాటు బి.జె.పి.నేతలు,బస్తీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రముఖ సంఘ సేవకులు మ్యాతరి బాలకృష్ణ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నేతలు-సంఘ నేతలు

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ప్రముఖ సంఘ సేవకులు మ్యాతరి బాలకృష్ణ జియాగూడ సమాజానికి,స్థానిక ప్రజలకు అందించిన సేవలు ఎంతో చిరస్మరణీయమని,ఆయన లేనిలోటు స్థానిక ప్రజలకు తీరని దుఃఖానికి గురిచేసిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. జియాగూడ భరత్‌నగర్‌కు చెందిన దివంగత మ్యాతరి బాలకృష్ణ (59)ప్రథమ వర్ధంతిని,దివంగతబాలకృష్ణ సతీమణి మ్యాతరి వాణిశ్రీ,కుమారులు ఎం.సాయి కుమార్, ఎం.నవీన్, ఎం.అఖిల్‌ల నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎం.ఆర్.పి.ఎస్. రాష్ట్ర నాయకులు వి.ఎస్.రాజు,ఎం. అరుణ్‌కుమార్, చంద్రమోహన్, ఎం.నవీన్,సి.ఎం.పి. నగర నాయకులు పి.నాగేశ్వర్, పి.చెన్నయ్య, ఆదిజాంబవ సంక్షేమ సంఘం సలహా దారులు టి. యాదయ్య, జి.చెన్నయ్య, పి.వెంకటేశ్,సంఘ సేవకులు చుడిబజార్ రాములు,పెద్ద కుర్మయ్య,పి.ఆంజయ్య,బి. యాదయ్య,జి. నర్సింగ్‌రావు, కె.రాంచందర్, మాణిక్,ఎం.ప్రవీణ్‌కుమార్,బి.జె.పి.జియాగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు జె. లక్ష్మినారాయణ, ఆదిజాంబవ సంక్షే సంఘం అధ్యక్షులు కేశవ్, ప్రధాన కార్యదర్శి తేజేందర్,ఉపాధ్యక్షులు వెంకటేష్,



ప్రతినిధి జి.నర్సింగ్‌రావు, భజన కళాకారులు జనార్ధన్, బి.ప్రేమ్‌కుమార్,రాము తదితరులు పాల్గొని బాలకృష్ణ చిత్రపటానిక పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముత్యాలమ్మ దేవాలయం,దళిత కళ్యాణ మండపాల నిర్మాణంలో, ఏస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో,ఏమ్మార్పీఎస్‌లోను చురుకైన పాత్రను పోషించారని పలువురు శ్లాఘించారు. స్వాధ్యాయ అధ్యాత్మిక చింతన కార్యక్రమంలో బి.జె.పి. పార్టీలో, అరుంధతి బంధుసేవా మండలి,హరిజన సేవక మండలిలోను తనవంతు కీలక పాత్రను పోషించారన్నారు. బాలకృష్ణ లేనిలోటు వారి కుటుంబానికే కాకుండా సమాజం మొత్తానికి తీరనిలోటుకు గురిచేందని పలువురు వ క్తలు పేర్కొన్నారు.

# హిందూ దేవుళ్ళపై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న బీజేపీ నేతలు

## మల్కాజిగిరిలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం






మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఇటీవల హిందూ దేవుళ్ళపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై మల్కాజిగిరిలో బీజేపీ నేతల ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందుకు నిరసనగా బుధవారం మల్కాజిగిరి అనుటెక్స్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా మల్కాజిగిరి కన్వీనర్ పి. కిరణ్ కుమార్,బీజేపీ జిల్లా ఉప కోశాధికారి జీడి.బాలచందర్ గౌడ్ మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని మరచి, నెత్తిన టోపి పెట్టి కాంగ్రెస్ ఖాన్ గా మారి పరమత వాదాన్ని భుజానికి ఎత్తుకున్నావా ...? సీఎం రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. 32 వేల హిందు దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలు చేసి, హిందువుల మనోభావాలను కించపరిచిన సీఎం రేవంత్ రెడ్డి కొండగట్టు ఆంజనే యస్వామి దగ్గరికి వెళ్లి భక్తులకు,హిందు సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో గతంలో ఇదే మాదరినే గతంలో ఏడుకొండల వెంకటేశ్వర స్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ మాజీ ముఖ్యమంత్రికి పట్టిన గతే నీకు పడుతుంది 'రేవంత్ రెడ్డి' అని వారు

హెచ్చరించారు. ఎన్నికల ప్రచార సమయంలో హిందువుల ఓట్ల కోసం జోగులాంబదేవి మీద ఒట్టు, సమ్మక్క సారలమ్మ మీద ఒట్టు, వేములవాడ రాజన్న మీద ఒట్టు అంటూ హిందూ దేవుళ్లను నమ్ముకున్న రేవంత్ రెడ్డి, జూబ్లీ హిల్స్ ఎన్నికల తరువాత తన స్వరం మార్చారని దుయ్యబట్టారు. ఇప్పుడు దేవతలను అవ మానించేలా మాట్లాడటాన్ని వారు తప్పు బట్టారు. రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను బట్టి ఆయనను హిందూ వ్యతిరేకతగా చూడాల్సిందేనన్నారు. కాంగ్రెస్ ను ముస్లిం పక్షపాత పార్టీగా ఆరోపించారు. ఇకనైనా రాష్ట్రంలో హిందువులు ఐక్యం కావాల్సిన అవశ్యకతను బీజేపీ నేతలు ఎలుగెత్తి చాటా రు. ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్,కోశాధికారి ప్రభుగుప్తా, సీనియర్ నాయకులు సోమా శ్రీనివాస్, శ్రీనివాస్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నిర్లక్ష్యం



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఓల్డ్ మల్కాజ్గిరి లోని శివాలయం సమీపంలో విద్యుత్ ఇనుప స్థంబము చిలుము రావడం వల్ల బదులుగా సిమెంట్ స్థంబాన్ని అమర్చారు కానీ 6 నెలలు గడుస్తున్నా పాత ఇనుప స్థంబాన్ని తొలగించడం మరచిపోయారు మేము వసంత పూరి విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్కు ఎన్ని సార్లు చెప్పిన ఇదిగో వస్తున్నారు అదిగో వస్తున్నారు అని చెబుతున్నారు తప్ప తొలగించడం లేదు. ఎన్నిసార్లు దరఖాస్ ఇస్తేను కాంట్రాక్టర్ రమణారెడ్డి నంబర్ ఇచ్చి వాళ్లతో మాట్లాడుకోండి అని తెలుపుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు. అసిస్టెంట్ ఇంజనీర్ గోపాల్ నుండి ఎటువంటి స్పందన రాకపోవడం వల్ల కాలనీవాసులు బాగా ఇబ్బందికి గురి అవుతున్నట్టు తెలిపారు.

## ఘనంగా ముగిసిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ ఎగ్జిబిషన్,జిల్లా స్థాయి బాల్ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః సుల్తాన్బజార్ హనుమాన్ టెక్డీలోగల ప్రముఖ విద్యాసంస్థ అయిన హనుమాన్ వ్యాయామశాల ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు జరిగిన జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్ ఎగ్జిబిషన్,జిల్లా స్థాయి బాల్ వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమం బుధవారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ ప్రదర్శన కార్యక్రమంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లోగల ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 174 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈనెల 2వ తేదిన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి విచ్చేసి,లాంఛనంగా ప్రారంభించారు. ప్రదర్శన ముగింపు వేడుకలను పురస్కరించుకుని వివిధ రకాల ప్రాజెకుట్లను రూపొందించి,ప్రదర్శించిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. విద్యార్థులు తమలో దాగిఉన్న ప్రతిభను పదునుపెట్టి వివిధ అంశాల్లో ప్రాజెక్టులను రూపొందించడం ఎంతో అభినందనీయం. ఈ పోటీల్లో 18 మందిని విజేతలుగా ఏంపికచేసి, ప్రత్యేకంగా షీల్డ్లను అందజేసి,అభినందిచారు. ఆఫ్జల్గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సైన్స్ టీచర్ నేతృత్వంలో పదవ తరగతి విద్యార్థి సృజన్కుమార్ చేతులతో తాకుండా తలుపు తెరవడానికి ఫుట్ పెడల్ పరికరంతో తలుపును తయారు చేసి,అందరిని ఆశ్చర్యంలో ముంచేత్తారు. సైన్స్ ఉపాధ్యాయులు బల్వంత్రెడ్డి విద్యార్థికి ప్రశంసా పత్రంను అందజేసి అభినందించారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు,సైన్స్ ఉపాధ్యాయులు ప్రశంసా






పత్రాలను అందజేశారు. విద్యార్థులు పలు అంశాల్లో వివిధ రకాలైన నమూనాలను ప్రత్యేకంగా రూపొందించి,తమలోనున్న ప్రతిభకు పదునుపెట్టారు. జిల్లా స్థాయిలో ఏంపికైన విద్యార్థులను రాష్ట్ర స్థాయి జరిగే పోటీలకు , రాష్ట్ర స్థాయిలో ప్రతిభన కనబర్చిన వారిని జాతీయ స్థాయికి పంపిస్తామని జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి షి.ధర్మేందర్, గోల్కొండ జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోత్ వేంకటేశ్వర్లు,జోన్ డిప్యూటీ ఐ.ఓస్. విశ్వనాథం గుప్తాతోపాటు హనుమాన్ వ్యాయామశాల కరస్పాండెంట్ మైథిలి శరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 03)హిందూ దేవి దేవతల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ ను దహనం చేసిన నార్సింగి బిజెపి నాయకులు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ చౌరస్తాలో బుధవారం నార్సింగి బిజెపి అధ్యక్షుడు మొండె నాగేష్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హిందూ దేవి దేవతలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ దేవి దేవతల పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి తగదని హెచ్చరించారు. బాధ్యతారహితమైన పదవిలో ఉండి ఒక వర్గం మెప్పు కొరకు హిందువులపై వివక్ష చూపడం మానుకోవాలని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పద్ధతి మార్చుకోకపోతే హిందువుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దిద్దాల లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షుడు చిక్కిరి బిక్షపతి యాదవ్ గోవింద్ గారి శివరాజ్, జైపాల్ రెడ్డి, బ్రహ్మచారి, మాధురి ,అనిల్ కుమార్, కావలి సురేందర్ ,పత్తి అరవింద్ ,ధార రాజ్ కుమార్ ,భోగి గణేష్, చెన్నయ్య, కృష్ణ, జయదీప్ రాజ్, మామిడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మద్దతు అభ్యర్థి గెలుపుతోనే నర్సాయపల్లి సమగ్రాభివృద్ధి




మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 03): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలంటే ప్రజలంతా ఈ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులను సర్పంచ్లుగా గెలిపించాలని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్సి మాజీ చైర్మన్ భట్టు కిషన్రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిల సహకారంతో మాడ్గుల మండలం నర్సాయపల్లితో పాటు అన్ని గ్రామ పంచాయతిల నిరుపేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేలా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు. నర్సాయపల్లి గ్రామపంచాయతి కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీగా బుధవారం మాడ్గుల మాజీ ఎంపిటిసి, కె.పి. డెవలపర్స్ అధినేత సతీమణి కొత్త జ్యోతిగౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్రెడ్డి, తన అభ్యర్థిత్వాన్ని ప్రతిపాధించిన కడారి జంగయ్యాయాదవ్లతో కలిసి ఆమె నామినేషన్ పత్రాలను కొల్కులపల్లి రైతువేదిక క్లస్టర్లో సంబంధిత అధికారులకు అందజేశారు. అనంతరం ఏఎమ్సి మాజీ చైర్మన్ మాట్లాడుతూ నర్సాయపల్లి సమగ్రాభివృద్ధిని కాంక్షించి ప్రజలంతా కాంగ్రెస్ మద్ధతు సర్పంచ్ అభ్యర్థినీ కొత్త జ్యోతిపాండుగౌడ్ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా సర్పంచ్ అభ్యర్థినీ జ్యోతిపాండుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా నాగర్కర్నూల్ పార్లమెంట్ స్థానం, కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎంపి, ఎమ్మెల్యేలు ఉన్నందున నిధులు మంజూరుచేయించి నర్సాయపల్లి గ్రామంలో నెలకొన్న ప్రజాసమస్యల శాశ్వత పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు.

## కొందుర్గు మండలంలో సర్పంచ్కు 70, వార్డు సభ్యులకు 423 మంది పోటీ

కొందుర్గు, మేజర్న్యూస్(డిసెంబర్ 03): స్థానిక ఎన్నికల్లో భాగంగా మొదటి విడితలో నిర్వహిస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం కొందుర్గు మండలంలో 19 మంది సర్పంచ్లకు గాను 70 మంది, 156 వార్డులకు సంబంధించి 423 మంది ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎంపిడివో అనురాధ తెలిపారు. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితీలకు గాను పాత ఆగిర్యాల, లక్ష్మీదేవునిపల్లి, చెర్కుపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్కు, వార్డు సభ్యులకు ఒక్కో నామినేషన్లు దాఖలు కావడంతో, ఆ మూడు గ్రామాలు ఏకగ్రీవం కానున్నాయి.